


దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 156 | ది.22-8-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-



## ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణతో ప్రమాణం చేయించిన కౌన్సిల్ చైర్మన్ కె.మోషేన్ రాజు



**అమరావతి,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యుని గా ఇటీవల ఎన్నికైన మాజీమ ంత్రి బొత్స సత్యనారాయణచే బుధవా రం రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు వారి చాంబరులో బొత్సతో ఎమ్మెల్సీగా ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, సంయుక్త కార్యదర్శి యం.విజయరాజు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పోలీసింగ్‌లో స్పష్టమైన మార్పు కనిపించాలి





- నేరం చేస్తే శిక్ష తప్పదనే భయం కల్పించేలా పోలీసు శాఖ పని చేయాలి
- శాంతి భద్రతల విషయంలో రాజీలేదు....పోలీసు సిబ్బందిలో అలసత్వాన్ని సహించేది లేదు
- ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు కావాలి
- విచారణలో పోలీసులు ఆలస్యం చేస్తే నేనే ఘటనా స్థలానికి వెళతా!
- డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా వ్యవహరించండి... గంజాయి, డ్రగ్స్ తరిమేయండి
- ఏపి పోలీసు శాఖ ప్రతిష్ట మళ్లీ నిలబెడదాం...ప్రజల భద్రతకు భరోసా ఇద్దాం
- పోలీసు శాఖలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక ఇబ్బందులు తొలగించేందుకు నిధుల విడుదలకు ముఖ్యమంత్రి ఆదేశం

**అమరావతి,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేరం చేస్తే శిక్ష తప్పుదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పనిచేయాలని సీఎం అన్నారు. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే...అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సిఎం అన్నారు. ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని.... పూర్తి స్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్తులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. హోం శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**గత ప్రభుత్వంలో 46 శాతం పెరిగిన నేరాలు..** సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో గత పదేళ్లలో పోలీసు శాఖలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు వివరించారు. 2014-19 పోల్చితే 2019-24లో క్రైం రేట్ 46 శాతం పెరిగిందని అధికారులు వివరించారు. 2014-19 తో పోల్చుకుంటే 2019-23 మధ్యకాలంలో మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదృశ్యం కేసులు 84.83 శాతం, సైబర్ నేరాలు 134.43 శాతం పెరిగాయని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89 శాతం, చిన్న పిల్లలపై నేరాలు 151.88 శాతం పెరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వ తీరుతో పోలీసు శాఖ ఎలా నిర్వీర్యమైందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసు శాఖలో ఆయా విభాగాలకు ఇవ్వాల్సిన చిన్న చిన్న ఆర్థిక మొత్తాలను కూడా చెల్లించకపోవడం వల్ల పోలీసులు, పోలీసు శాఖ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

**పరికరాల ఏఎంసీకి దిక్కులేదు....కాలం చెల్లిన వాహనాలు..** పోలీసు శాఖ వద్ద 143 డ్రోన్లు ఉంటే అందులో 88 పనిచేస్తున్నాయని తెలిపారు. బాడీ వోర్న్ కెమేరాలు 1250 ఉంటే 444 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో 1180 కెమేరాలకు గాను కేవలం 317 మాత్రమే పనిచేస్తున్నాయని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 14,712 సీసీ కెమేరాల్లో 2371 కెమేరాలు పనిచేయడం లేదని వివరించారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం కూడా పనిచేయడం లేదని తెలిపారు. వీటన్నింటినీ తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు అవసరమైన రూ. 30 కోట్లు నిధులు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. యాన్యువల్ మెయింటనెన్స్ ఛార్జీలు చెల్లించకపోవడం వల్ల చాలా సేవలు అందుబాటులో లేకాండా పోయాయని....వీటి వల్ల నేర విచారణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పోలీసు విభాగంలో 2014-19 మధ్య 5215 వాహనాల కొనుగోలుకు రూ.221.8 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.67.3 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కాలం చెల్లిన వాహనాలతో పోలీసు శాఖ ఇబ్బంది పడుతోందని...ప్రస్తుతం 2812 వాహనాల కోసం రూ.281 కోట్లు బడ్జెట్ అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**నిధులు విడుదలకు సీఎం అంగీకారం..** అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖను మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా వ్యవస్థల్లో పరికరాల నిర్వహణ ఖర్చులకు ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న రూ.10 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సీసీ కెమేరాల ఏర్పాటులో పెండింగులో ఉన్న రూ.11 కోట్ల బిల్లులు కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీస్ శాఖను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాటాగా రూ.61 కోట్లు విడుదల చేయడానికి కూడా సీఎం ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వం పోలీసులను కక్ష సాధింపులకు, ప్రజల, రాజకీయ పార్టీల అణిచివేతకు ఉపయోగించుకుంది కానీ.....పోలీసు శాఖ సామర్థ్యం మాత్రం పెంచేలేదని అన్నారు. నేర పరిశోధనలో కీలకమైన ఫింగర్ ప్రింట్ వంటి విభాగాలకు, పరికరాలకు కనీసం రూ.10 కోట్లు యాన్యువల్ మెయింటనెన్స్ చార్జెస్ చెల్లించకపోవడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు. పోలీసు శాఖను మళ్లీ గాడిన పెడతామని.....రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి కింద పనిచేసే ఎస్ఐ వరకు మార్పు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. మహిళలపై హింస విషయంలో చాలా కఠినంగా ఉండాలి. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అనేది నేరస్తులకు అర్థం కావాలి అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగు, సరఫరా, వాడకం విపరీతంగా పెరిగిందని.. డ్రోన్స్ ను వినియోగించి గంజాయి పంట ఎక్కడ ఉందో గుర్తించి నాశనం చేయాలని అన్నారు. రాష్ట్రంలో, గంజాయి డ్రగ్స్ అనే మాట వినిపించకూడదని అన్నారు. గంజాయి లేని రాష్ట్రం కోసం ఉత్పత్తి, సరఫరా, వాడకం మధ్య ఉన్న చైన్ తెంచడం ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు చేద్దామని...ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని సీఎం అన్నారు. గంజాయి విషయంలో ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరముందని సీఎం అన్నారు. నేరాల విచారణ విషయంలో అసలత్వాన్ని, ఆలస్యాన్ని సహించేది లేదని......నేరం జరిగిన వెంటనే క్లూస్ టీం, ఫోరెన్సిక్ బృందాలు ఎందుకు వెళ్లడం లేదని సీఎం ప్రశ్నించారు. ఇకపై ఈ పరిస్థితి మారాలన్నారు. నేరం జరిగిన చోట వేగంగా పోలీసులు స్పందిచకపోతే...తానే స్వయంగా కొన్ని ఘటనలకు వెళ్లి విచారణను పర్యవేక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. సైబర్ క్రైం ను ఎదుర్కోవడానికి నిపుణులతో చర్చించాలని...అవసరమైతే కొత్త చట్టాలు కూడా తీసుకొద్దామని చెప్పారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్ పెట్టాలని సిఎం అన్నారు. ఇన్వెస్టిగేషన్ చార్జెస్ కింద కొంత మెత్తం విచారణ అధకారులకు ఇచ్చే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారభించారని.... ఇప్పుడు దాన్ని మళ్లీ పునరుద్దరించాలని అధికారులు కోరగా దానికి సీఎం అంగీకరించారు.

# ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం భూ సేకరణ ప్రారంభించండి...

- రెండు పార్ట్‌ల్లో ప్రగతిపై రోజువారీ సమీక్ష చేయాలి...
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో మార్పులకు సూచన
- భూ సేకరణలో పారదర్శకంగా వ్యవహరించాలి... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు... పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశిం చారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు... ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి-ఆమన్‌గల్-షాద్ నగర్-చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# ఆంధ్రుల ఆస్తి విశాఖ ఉక్కు

- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు పూర్వ వైభవం తీసుకొస్తాం
- కొంచెం తోడ్పాటు అందిస్తే దేశంలోనే టాప్ స్టీల్‌గా నిలుస్తుంది
- ప్లాంటులో పర్యటించి, వివరాలు తెలుసుకున్న మంత్రి కొల్లు రవీంద్ర



**విశాఖపట్నం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న ఆంధ్రుల ఆస్తి విశాఖ ఉక్కు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విశాఖ పటర్యటనలో భాగంగా స్టీల్ ప్లాంటును పరిశీలించారు. పరిశ్రమ నిర్వహణ, బ్లాస్ట్ ఫర్నేస్‌ను అధికారులో కలిసి పరిశీలించారు. వందలాది మంది ప్రాణ త్యాగాలతో నాడు విశాఖ ఉక్కును ఏర్పాటు చేసుకున్నామని, దాన్ని పరిరక్షించుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ హయంలో ప్లాంటు భూముల్ని ఆక్రమించేందుకు కుట్రలు చేశారన్నారు. అదే సమయంలో స్టీల్ ప్లాంటును తొలగించి, ఆ ప్రాంతంలో రాజధాని నిర్మాణం చేయాలని జగన్ రెడ్డి ప్రయత్నించినట్లు నాటి సీఎస్ బయట పెట్టడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఉక్కు ఆస్తుల్ని కబ్జా చేసేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కొంచెం తోడ్పాటు అందిస్తే దేశానికే ఆదర్శంగా నిలిచే సత్తా విశాఖ ఉక్కుకు ఉందన్నారు. విశాఖ ఉక్కును కాపాడుకుని తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ, గాజువాక ఎమ్మెల్యేపల్లా శ్రీనివాస్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తదిరులు పాల్గన్నారు.

# సెప్టెంబరు 14 న జాతీయ లోక్ అదాలత్


- రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎమ్.బబిత



**అమరావతి, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వచ్చే నెల 14 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నున్న అన్ని న్యాయ స్థానముల ఆవరణములలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంటర్ సెక్రటరీ (డిస్ట్రిక్టు అండ్ సెషన్స్ జడ్జి) ఎమ్.బబితా తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన పోషకులు జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మరియు కార్య నిర్వాహక అధ్యక్షులు, న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ ఇందుకు సంబందించి ఇప్పటికే ఆదేశాలను జారీచేయడం జరిగిందని ఆమె తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం దగ్గర్లోనున్న రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ కోర్టులో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద నష్ట పరిహార కేసులు, లేబర్ కేసులు, సివిల్ కేసులు మరియు కోర్టుల ముందుకు రాని రాజీ పడదగిన తగాదాలు ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. లోక్ అదాలత్ అవార్డులు లేని అంతిమ తీర్పు, లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకొనుట ద్వారా సామరస్య పూర్వకమైన పరిష్కారాన్ని త్వరితగతిన పొందటంతో పాటు పెండింగ్ లో ఉన్న రాజీపడిని కేసులలో చెల్లించిన కోర్టు ఫీజును కూడా వాపసు పొందవచ్చని ఆమె తెలిపారు. ప్రజలు, కక్షిదారులు అందరూ తమ దగ్గరలోని కోర్టు ఆవరణల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లను సద్వినియోగంచేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

**ఉచిత న్యాయ సేవలకై జాతీయ టోల్ ఫ్రీ నెంబరు 15100..** న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బడుగు, బలహీ వర్గాల వారు ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి అయినా వారి వారి సమస్యలను జాతీయ టోల్ ఫ్రీ నెంబరు 15100 కు తెలియజేసిన యెడల తగు సలహా మరియు సహాయమును అందించడం జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా వున్న వివిధ న్యాయసేవాధికార సంస్థల ద్వారా వివిధ న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. మహిళలు, షెడ్యూలు కులములు మరియు తెగలు, పిల్లలు, కార్మికులు మొదలగువారు ఉచిత న్యాయ సహాయానికి అర్హులన్నారు. వీరితో పాటు సంవత్సర ఆదాయం మూడు లక్షలకు మించనివారు కూడా అర్హులని ఆమె తెలిపారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన వసతి గృహాలలో నివసిస్తున జువెనైల్స్, విభిన్న ప్రతిభావంతులు, వృద్దులు, అనాధల సమస్యలతో పాటు వసతి గృహాల నిర్వహణలో ఏమైనా లోపాలు ఉంటే వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. జైళ్లలో ఉన్న వారికి వృత్తి నైపుణ్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది, దాదాపు 93 మంది ఖైదీలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆమె తెలి పారు. అదే విధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సిల్స్ ఉన్నాయని, ప్రైవేటు కేసులకు సంబందించి కూడా ఈ కౌన్సి ల్స్ ఉచితంగా న్యాయసేవలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సేవలను కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉప కార్యదర్శి డాక్టర్ హెచ్.అమర రంగేశ్వర రావు, సహాయ కార్యదర్శి యన్.జేజేశ్వర రావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.


# శ్రద్ధాంజలి



కీ॥శే॥ సజ్జా రాఘవరావు గారు
(రాఘవయ్య మాస్టారు)
జననం : 1944
మరణం : 9-08-2024
శుభోదయ స్కూల్ వ్యవస్థాపకులు

మంచితనం మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి..
అందరి మంచిని కాంక్షించే అరుదైన వ్యక్తిత్వం,
కుటుంబసభ్యులలో వారి ఆత్మీయులలో చిర స్థాయిగా నిలిచి
అందరికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన
కీ॥శే॥ సజ్జా రాఘవరావు గారి
మరణం మాకు తీరని లోటు.. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
ఆ భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునివాళి తో..

ఇట్లు : కుటుంబ సభ్యులు

## వార్తాప్రభ - పంచాంగం

**22-8-2024 గురువారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : తదియ సా. 1.46 వరకు

నక్షత్రం : ఉత్తరాభాద్ర 10.05 వరకు

వర్జ్యం : ప.5.47 నుండి 7.13 వరకు

దుర్ముహూర్తం : 10.01 నుండి 10.51 వరకు

రాహుకాలం : 06.01 నుండి 7.35 వరకు

మంచి సమయం : లేదు

సూర్యోదయం : 5.49కి

సూర్యాస్తమయం : 6.23కి




వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు :

9347993188, 9666568661

● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు కొంత దూరం ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈరోజు సీనియర్ అధికారితో వాగ్వాదం ఉంటే, అది చట్టబద్ధంగా జరగొచ్చు. కాబట్టి మీ ప్రసంగంపై నియంత్రణ ఉంచాలి. అతిథులు సాయంత్రం మీ ఇంటికి రావొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో మీ శత్రువులను జయించడంలో విజయం సాధిస్తారు. ఈరోజు మీ సామాజిక సర్కిల్ కూడా విస్తరించినట్లు కనిపిస్తుంది. ఈ కారణంగా మీ స్నేహితుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఈరోజు మీరు కొన్ని గృహోపకరణాల కొనుగోలు కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు పురోగతికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయి. దీని వల్ల మీ రోజంతా సంతోషంగా గడుపుతుంది. రాజకీయాలకు సంబంధించిన వ్యక్తులు ఈరోజు తమ పనిలో కొన్ని అడ్డంకులను ఎదుర్కొంటారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు చాలా జాగ్రత్తగా ఉండాలి. లేదంటే మీకు నష్టం వచ్చే అవకాశం ఉంది. మీరు చేసే పనుల్లో ఆటంకాలు ఎదురైతే, భయపడకండి. ధైర్యంగా ఎదుర్కోవాలి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆస్వాదిస్తూ కనిపిస్తారు. మీ కోసం కొంత డబ్బు ఖర్చు చేయొచ్చు. ఈరోజు మీరు మొబైల్, ల్యాప్‌టాప్ కొనుగోలు చేయొచ్చు. మీ ఆర్థిక పరిస్థితి బలంగా ఉంటుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా ఆస్తిని కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంటే అందులో విజయం సాధిస్తారు. ఈరోజు మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. మీరు దీన్ని చూసి సంతోషిస్తారు.

**తులా రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు తమ జీవిత భాగస్వామి నుండి పూర్తి మద్దతు పొందుతారు. మీ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ రంగంలో మీ స్థానం, ప్రతిష్ట పెరిగే అవకాశాలు ఉన్నాయి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు దానధర్మాల కోసం డబ్బు ఖర్చు చేస్తారు. ఇతరులకు సహాయం చేస్తారు. ఇది మీకు ఆత్మసంతృప్తిని ఇస్తుంది. సాయంత్రం స్నేహితులతో ఎక్కడికైనా వెళ్లాలని ప్లాన్ చేసుకోవచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ జీవితంలో వాతావరణం ప్రతికూలంగా ఉండొచ్చు. మీ ఓర్పు, మధురమైన ప్రవర్తనతో వాతావరణాన్ని తేలికపరచడంలో మీరు విజయం సాధిస్తారు. మీ ప్రియమైన వారి సహాయంతో కొన్ని సమస్యల నుండి బయటపడొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు అకస్మాత్తుగా కొత్త ఒప్పందం ఖరారు చేయడం వల్ల మీరు లాభపడొచ్చు. అయితే కుటుంబ సభ్యుడు లేదా పిల్లల ఆకస్మిక ఆరోగ్యం ఒత్తిడిని కలిగిస్తుంది. మీరు ఈరోజు వ్యాపారంలో రిస్క్ తీసుకోవాల్సి వస్తే, వాటిని జాగ్రత్తగా తీసుకోవాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో మెరుగైన ఫలితాలను పొందుతారు. దీని వల్ల మీరు సంతృప్తి చెందుతారు. మీ ఆర్థిక పరిస్థితి గురించి తక్కువ ఆందోళన చెందుతారు. మీ ఆదాయ, వ్యయాల మధ్య బ్యాలెన్స్ కొనసాగించాలి. మీ భవిష్యత్తు కోసం పొదుపు చేయడంలో విజయం సాధిస్తారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పిల్లల వైపు నుంచి కొన్ని శుభవార్తలు వినిపిస్తాయి. దీంతో మీ మనసు ఉల్లాసంగా ఉంటుంది. ఉపాధి ధ్యేయంగా పని చేసే వారికి ఈరోజు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

# నడుపూరులో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణాల తరగతులు



**పెడన,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** మండలం,నడుపూరు గ్రామం లో ఆత్మా వారి సౌజన్యం తో జిల్లా వనరుల కేంద్రం వారు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం,మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు మరియు ప్రకృతి వ్యవసాయం పై రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ సి ఎ డి ఎ కె శ్రీనివాస రావు రైతులను ఉద్దేశించి సమగ్ర కలుపు పోషక,మరియు ఎలుకల యాజమాన్యం గురించి ప్రసంగించారు..ఈ కార్యక్రమంలో డి ఆర్ సి ఏవో బి. పద్మజ ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి శ్రీమతి నూరున్నిసా వి ఎ ఎ మంజూష, సర్పంచ్ చీర్ల అనూష కన్నెపాటి సాయి కిరణ్ పరసా చిన్నా చీర్ల కృష్ణంరాజు చీర్ల శివకృష్ణ మోహన్రావు రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

● **గన్నవరం నియోజకర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని గన్నవరం నియోజక వర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకర్గం కేసరపల్లి గ్రామానికి చెందిన ఉమ్మనేని పార్వతి అనే మహిళా క్యాన్సర్ తో బాధపడుతూ హైదారాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతుంది . ఈ మేరకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా యార్లగడ్డ సిఫార్సు మేరకు చికిత్స నిమిత్తం రూ.1.50 లక్షల ఎల్.ఓ.సి.మంజూరు చేశారు. మంజూరైన ఎల్. ఓ.సి. ని బుధవారం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తన కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు . ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్భందువునిగా అదుకుంటుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# అర్తమూరు పంచాయతీ అభివృద్ధి కే కట్టుబడి ఉన్నాను - బొర్రా రమేష్



**కృత్తివెన్ను,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** బంటుమిల్లి ఈ నేల 15 న స్వతంత్ర దినోత్సవం సందర్భంగా తమ కుటుంబ పెద్ద ఐన బొర్రా నాగేశ్వరావు అధీనంలో ఉన్న 63 సెంట్ల భూమిని పంచాయతీ అభివృద్ధి కీ విరాళంగా యిచ్చానని, తరువాత జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక రాముని కలిసి సదరు భూమిలో ఓపెన్ కమ్యూనిటీ హాల్, మినీ పార్క్ నిర్మాణం కు నిధులు యివ్వాలని అర్జీ కూడా యిచ్చానని దానికి జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక కూడా సర్వే చేయించి, అంచనా రెడీ చేస్తే తప్పకుండ సహకారం అందిస్తామని తెలిపారు అని. ఈ విషయం లో కొంతమంది కావాలనే నాపై బురద చల్లుతున్నారంటు అర్తమూరు గ్రామ సర్పంచ్ బొర్రా రమేష్ అన్నారు. అభివృద్ధి పనుల్లో ఉపయోగం ఉంటుంది అని కాంట్రాక్టర్ ల దగ్గర మిగిలిన కంకర ఆ భూమిలో వేయిస్తే దాన్ని కూడా తీసేసారని, పోనీ మీరు అభివృద్ధి చేస్తానన్నా గ్రామ సర్పంచ్ గా నేను పూర్తి సహకారం అందిస్తానని బొర్రా రమేష్ అన్నారు....


CHAITANYA COLLEGE

Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38

Ph : 040-23734825

Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)

ONE SITTING (for Discontinued)

B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)

Director & Correspondent

B.V. TRINADH

MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625


సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహెబిలిటేషన్

B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)

B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M

రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493

www.saiedugroup.com



ప్రొ॥జి.రాంబాబు సెల్ 991228666 9010033294

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్

ఇన్సూరెన్స్ ఏజెంట్

వసంత పంచమి శుభాకాంక్షలు Maha Shivratri

ఇల్లు, స్థలాలు,పొలాలు

అమ్మదలచిన,కొనదలసిచమరియు

మీ జీవిత భద్రత కొసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్

MALLAIAH BROTHERS 60

హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.

తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్

మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388

విజయ మిల్క్ పార్లర్

కుమార్ మిల్క్

విన్నకోటవారి చౌక్, విజయవాడ-1



మా వద్ద విజయవారి పాలు, పాల పదార్ధములు ఆర్డరుపై సప్లయి చేయబడును.

డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు

VIJAYA

SHREE YADAV & CO.,

EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS

cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS

Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)

MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)

#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047



Satish : 8019483304 - Ranga : 9247284050

దివ్యసాయి ఎలక్ట్రికల్స్

DIVYASAI ELECTRICALS

WHOLESALE & RETAIL ELECTRICAL GOODS

Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001

VIHAN GM legrand FINECAB


# వైద్య పరిశోధనలకు రేగుల స్వతంత్ర భారతి మృతదేహం


● **చివరి కోరిక మేరకు కాటూరు మెడికల్ కళాశాలకు అప్పగింత**



**విజయవాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** మృతి అందరిదీ. కాని స్మృతి కొందరికే దక్కుతుంది. ఆ కోవకే చెందుతారు రేగుల స్వతంత్ర భారతి. మరణానంతరం కూడా తాను ఈ సమాజానికి ఏదో రూపంలో ఉపయోగపడాలని భావించా రు. హిందూ సాంప్రదాయాలకు భిన్నంగా గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తన మృతి అనంతరం పార్థీవ దేహానికి కర్మకాండలు వద్దని తన కుటుంబ సభ్యులను ఒప్పించి ముందుగానే దానిని వైద్య విద్యార్థుల ప్రాక్టికల్స్ నిమిత్తం అప్పగించేలా అంగీకార పత్రం సిద్ధం చేసారు. వయోభారం ఫలితంగా మంగళవారం రాత్రి స్వతంత్ర భారతి విజయవాడలో చనిపోగా ఆమె చివరి కోరిక మేరకు బుధవారం మృత దేహాన్ని కాటూరి మెడికల్ కళాశాలకు అప్పగించారు. కొత్తగూడెం సింగరేణి కాలరీస్ లో ప్రెస్ ఆపరేటర్ గా ఉద్యోగం నిర్వహించిన ఆమె పదవీ విరమణ అనంతరం కూడా అక్కడే ఉంటూ వచ్చారు. గత ఆరునెలల క్రితం ఆరోగ్యం సహకరించకపోవటంతో విజయవాడలోని తన తమ్ముడు రేగుల సతీష్, జయశ్రీ కుటుంబంతో ఉంటున్నారు. భారతికి పిల్లలు లేకపోవటంతో సోదరుని కుటుంబమే అన్ని అయి వృద్ధాప్యంలో అండగా ఉంటూ వచ్చారు. 1947 ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం రోజున జన్మించిన ఆమెకు వారి తల్లిదండ్రులు స్వతంత్ర భారతి పేరిట నామకరణం చేసారు. పేరుకు తగ్గట్టుగానే వ్యవహరిస్తూ, కమ్యూనిస్టు భావజాలంతో గడిపుతూ వచ్చిన ఆమె ఈ నిర్ణయంతో మరణించి పరోక్షంగా జీవించే ఉన్నారు. భారతి దేహాన్ని అనాటమీ (శరీర నిర్మాణ శాస్త్రం) విభాగం తమ పరిశోధనలకు వినియోగిస్తుందని కాటూరి మెడికల్ కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ మృతి అనంతరం సకాలంలో నేత్రాలను స్వీకరించింది. కాటూరు మెడికల్ కళాశాల నుండి వచ్చిన బృందానికి విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో దేహాన్ని అప్పగించారు.

# చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుంది

● **నందవరం నూతన శ్రీనివాసులు**



**నందవరం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** అనంతపురం జిల్లా బొమ్మన హల్లి నుంచి నందవరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా వి శ్రీనివాసులు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేస్తామని అసాంఘిక కార్యక్రమాలు అక్రమంగా మద్యం వాటిపై ప్రత్యేక దృష్టి పెడతానని దళారి వ్యక్తుల నుంచి కాకుండా నేరుగా సమస్య ఉన్న అర్జీదారులకు పోలీస్ స్టేషన్కు వచ్చి బాధితులు కంప్లీట్ ఇవ్వవచ్చు అని ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు గ్రామంలోని ఎవరైనా అరాచకాలు పాల్పడితే స్కూల్ ల పైన టెంపుల్స్ దగ్గర మెయిన్ రోడ్డు వైపు రోడ్డు ఇరుపక్కల కూర్చోకూడదని ప్రజలకు తెలిపారు అలా గుంపులు గుంపులు మీటింగ్లు పెడితే వాళ్లపైన ప్రత్యేక దృష్టి పెడతానని అలాగే ఎవరైనా నా పేరు చెప్పి అర్జీదారి దగ్గర డబ్బులు అడిగితే వారి పైన కేసు నమోదు చేస్తానని తెలిపారు.

# బొత్స సత్యనారాయణకు జగన్ అభినందనలు

**విజయవాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ దూరంగా ఉంది. ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు తన చాంబర్ లో ఈరోజు బొత్సతో ప్రమాణస్వీకారం చేయించారు.


గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ


# వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పిస్తా

● **ఉద్యమంతో వర్గీకరణ అడ్డుకుంటాం** ● **మాల మహానాడు నాయకుల డిమాండ్**



**ఎమ్మిగనూరు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల నందు భారీగా మాల మహానాడు నాయకులు పాల్గొని ప్రశాంతంగా బంద్ చేయడం జరిగింది. బందుకు సహకరించిన వాళ్ళం దరికీ ధన్యవాదాలు తెలిపిన మాల మహానాడు నాయకులు. రాజకీయ స్వలాభం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లు వర్గీకరణ చేయడం జరిగిందని, రాజకీయ ఎత్తుగడలతో అన్నదమ్ముల లాంటి ఎస్సీలను విభజించడం జరిగిందని తెలిపారు. ఇలా ఎస్సీ వర్గీయులు 59 ఉపకలాలను వారి స్వలాభం కోసం విభజించి పాలిస్తున్నారని తెలిపారు. వర్గీకరణ వ్యతిరేకం కోసం మాల మహానాడు నాయకులు ప్రాణాలైనా అర్పిస్తామని తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు ఉష మొహరం కమిషన్ ద్వారా తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజకీయ స్వలాభం కోసమే వర్గీకరణ చేయడం జరిగిందని, ఇలాంటి వర్గీకరణలను సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సిగ్గుచేటని, ఇలాంటి తీర్పులు వల్ల ప్రజలు సుప్రీంకోర్టు మీద ఉన్న నమ్మకం పోతుందని సూచించారు. వర్గీకరణ వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో మళ్లీ పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నరసన్న, మాల మహానాడు నాయకులు మాల పంపయ్య, మాల రాజోలప్ప, ఎద్దుల చెన్నయ్య, మాల మధుబాబు, మాల. మురళీకృష్ణ, బుడుమెద్దుల రవిచంద్ర, మాల నరసప్ప, గడ్డం నాగేంద్ర, మాల సత్యనారాయణ, మాల జట్టప్ప, సలువాది.సురేంద్ర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావుని ఘనంగా సత్కరించిన జనసేన నేతలు



**కోడూరు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** కోడూరు మండల జనసేన పార్టీ కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు( బుల్లయ్య) వచ్చారు. కోడూరులో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆయనను మండల జనసేన పార్టీ చేసిన మరే గంగయ్య జనసేన పార్టీ కార్యాలయానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జగన్నాథరావును మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, మాజీ ఎంపీపీ పెద్ది భాస్కరరావు, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతబోయిన సీతారత్నం సాయిబాబు, భాజపా ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి కొండవీటి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి పరిసే నాగమల్లేశ్వరరావు, నాగం బాపయ్య, పోతబోయిన లక్ష్మణరావు, అప్పికట్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ ఆలయం నిర్మాణంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (వార్తాప్రభ):**జగద్గిరిగుట్ట శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణం సందర్భంగా మహేందర్ పిలుపుమేరకు పోచమ్మ ఆలయానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు. ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం. ఈ కార్యక్రమంలో పి. ఎల్ ప్రసాద్, ప్రకాష్ గుప్తా,రమేష్ గుప్తా, బాబు గౌడ్, బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 15-20 ఏళ్ల తర్వాత హైడ్రా అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేయడమేంటి?- హైకోర్టు

**హైదరాబాద్: ఆగస్ట్ 21 (వార్తాప్రభ):**జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధుల గురించి చెప్పాలని ఏఏజీకి ఉన్నత న్యాయస్థానం సూచించింది. ఈక్రమంలో హైడ్రా స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అని ఏఏజీ పేర్కొన్నారు. మరోవైపు హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ప్రశ్నించింది. స్థల యజమానులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారని తెలిపింది. స్థానిక సంస్థల అనుమతితో నిర్మాణాలు జరుగుతాయని పేర్కొంది. 15–20 ఏళ్ల తర్వాత హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణమంటూ కూల్చివేయడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. మరోవైపు చెరువుల పరిరక్షణ కోసమే హైడ్రా ఏర్పాటైందని ఏఏజీ తెలిపారు. ప్రదీప్‌రెడ్డి వేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని చెప్పారు. జన్వాడలో ఉన్న ఫాంహౌస్ జీవో 111లోకి వస్తుందని పేర్కొన్నారు. జీవో 111 పరిధిలోని భూములు, ఫాంహౌజ్‌లు నీటిపారుదల శాఖ చూస్తోందని వివరించారు. వీటిని కూల్చివేసే హక్కు హైడ్రాకు లేదని ఏఏజీ తెలిపారు. కూల్చివేతల గురించి చర్చించాల్సి ఉందని హైకోర్టు తెలిపింది. విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది.

# భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**నిర్మల్, ఆగస్టు 21 (వార్తాప్రభ)** బుధవారం కలక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన అంశాలపై రెవెన్యూ, పంచాయితీ, నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్రమబద్ధీకరణ దరఖాస్తులను పగడ్బందీగా పరిశీలించాలని సూచించారు. ప్రతీ అధికారి ఎల్ఆర్ఎస్ పై విస్తృత అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇప్పటికే ముగ్గురు సభ్యులతో కూడిన బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తుల పరిశీలన సందర్భంలో వివిధ దశలలోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, దరఖాస్తును తిరస్కరించినట్లయితే కారణాలను రిమార్కుల విభాగంలో పొందుపరిచి, దరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు. ప్రభుత్వ భూములు, దేవాదాయ, శిఖం, చెరువులు, కుంటలకు సంబంధించిన భూములను క్రమబద్ధీకరించరాదని హెచ్చరించారు. మున్సిపాలిటీలు, మండలాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ట్రైనర్లు ఎల్ఆర్ఎస్ లోని అంశాలు, సంబంధిత మొబైల్ యాప్ లోని విషయాలు, దరఖాస్తుల పరిశీలన సమయంలో పాటించవలసిన నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం అధికారులకు ఎల్ఆర్ఎస్ అంశాలపై ఉన్న సందేహాలను ట్రెయినర్లు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డీఆర్ఓ భుజంగ్ రావ్, జెడ్పీ సీఈఓ గోవింద్, డీపీఓ శ్రీనివాస్, సర్వేయర్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ సుదర్శన్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయితీ, నీటిపారుదల శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బలమైన బిజెపితో వికసిత్ భారత్ సాకారం

**సికింద్రాబాద్. ఆగస్ట్ 21 (వార్తాప్రభ):**బలమైన బిజెపితో వికసిత్ భారత్ సాకారంచేసుకోవడానికి, సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్ లో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం–2024 కార్యశాలలో పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, మరియు జిల్లా అధ్యక్షురాలు అరుణా తార, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, రాము మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరి శ్రీకాంత్ మొదలవారి పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీలో ఆంక్షల కోత సిగ్గుచేటు!!

■ రైతన్నల గుండెల్లో గుణపం దింపిన ప్రభుత్వం అవసరమా? ■ మోసపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతాంగం గుస్సా ■ కేటీఆర్ పిలుపుతో తెలంగాణ వ్యాప్తంగా ధర్నాలు ■ కోరుకంటి చందర్, ఎక్స్ ఎమ్మెల్యే




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 21 (వార్తాప్రభ ప్రతినిధి)** రైతు రుణమాఫీలో ఆంక్షల కోత సిగ్గుచేటు అని అన్నారు రామగుండం ఎక్స్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ఈ మేరకు బుధవారం గోదావరిఖని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి చందర్ మాట్లాడారు. రైతన్నల గుండెల్లో గుణపం దింపిన ప్రభుత్వం అవసరమా అని ప్రశ్నించారు. కేవలం 40 శాతం మేరకే రుణమాఫీ చేసి చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వంపై రైతుకు మద్దతుగా కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా గురువారం ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మోసపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతాంగం గుస్సాగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని రైతులు, అన్ని వర్గాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి రైతుకు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఆముల నారాయణ, కృష్ణవేణి, విజయ, మారుతి, వేణు, శ్రీనివాస్, రమేష్, కిరణ్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయం జరిగిన మహిళ కార్మికురాలికి నష్టపరిహారం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్




**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (వార్తాప్రభ):**శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని రాయదుర్గలో "అరబిందో ఇన్ఫ్రా స్ట్రోక్చర్ ప్రైవేట్ లిమిటెడ్" భవన నిర్మాణ సంస్థలో కార్మికురాలు కాంతమ్మ గత కొన్ని సంవత్సరాలుగా హౌస్ కీపింగ్ గ కాంట్రాక్టర్ శేఖర్ దగ్గర పని చేయడం జరుగుతుంది... పని చేస్తుండగా కార్మికురాలు కాంతమ్మకు ఎడమ కాలు ప్యాక్చర్ కావడంతో హాస్పటల్లో చికిత్స చేయించి ఆ తర్వాత నీ ఏజ్ అయిపోయింది నువ్వు ఈ సంస్థలోకి రావద్దు అని కాంట్రాక్టర్ శేఖర్ అన్నాడు,కార్మికురాలకు రావలసిన వైద్య ఖర్చులు మరియు బెనిఫిట్స్ ఇవన్నీ ఇవ్వకుండా కాంట్రాక్టర్ శేఖర్ పంపించేవాడు, ఎవరికి చెప్పినా నన్నేం చేయరు అని కార్మికురాలని నిర్లక్ష్యంగ చేస్తూ మాట్లాడేవాడు... కాంతమ్మ అనే కార్మికురాలికి రావలసిన బెనిఫిట్స్ అదే విధంగా హాస్పిటల్ ఖర్చులు అవి ఏవి ఇవ్వకుండా, పంపించేవారు, కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి బంధువుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికురాలు కాంతమ్మకు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "అరబిందో ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ" దగ్గరికి వెళ్లి కాంట్రాక్టర్ శేఖర్ మరియు సంస్థ యజమాన్యంతో మాట్లాడి కార్మికురాలికి రావలసిన వైద్య ఖర్చులు మరియు బెనిఫిట్స్ గురించి పలుమార్లు చర్చించి, కార్మికురాలికి కాంతమ్మకు కి రావాల్సిన మొత్తం హాస్పిటల్ ఖర్చులతో సహా 40,000/– రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికురాలు కాంతమ్మ మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్, బిజెపిలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం చెందిన కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునియప్ప,శంకర్,రాజు, మనస్,కరుణాకర్,విఠల్ గచ్చిబౌలి డివిజన్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ కార్యాలయం లో బీజేపీ పార్టీలో చేరారు.వారికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు.బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్,మన్నే రమేష్,రాజు,గోపాల్ ప్రభాకర్, సురేష్,రాజు,నగేష్,వెంకట్, మని,శ్రీకాంత్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కూకట్ పల్లి ఆగస్ట్ 21 (వార్తాప్రభ):**కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పాలన ప్రజాభిష్టం మేరకు కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన యువత నిర్ణయించుకున్నారు. ఈ మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డితో చర్చలు జరిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మరింత మైలేజ్ వచ్చే క్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తే భవిష్యత్తులో వారికి రాజకీయ అవకాశాలు వస్తాయని శేరి సతీష్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజల ఆశీర్వాదంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించగలరని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు క్రిస్టియన్ మైనార్టీ నేత మేకల మైకల్, దేవ సహాయం రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, శేషగిరిరావు, కొమ్మ బాబు, సన్నీ, గణేష్, శివారెడ్డి,సంతోష్, సోను, తదితరులు పాల్గొన్నారు.

వార్త ప్రభ

హైదరాబాద్

# "ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన నీలం నవీన్ కుమార్"



**అడ్డగూడూర్ : 21 ఆగస్టు (వార్త ప్రభ)** అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన నీలం నవీన్ కుమార్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టర్ రేట్ అందుకున్నారు. డాక్టర్ కనకదుర్గాంబ పర్యవేక్షణలో స్టడీ ఆన్ స్కాలస్టిక్ బ్యాక్ వార్డెనేస్ ఆఫ్ హై స్కూల్ స్టూడెంట్స్ ఇన్ నల్లగొండ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విద్యాలయం నుంచి డాక్టర్ రేట్ ప్రధానం చేశారు. అంతేకాకుండా గిరిజన సంక్షేమ కళాశాలలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాన్ని సాధించి విధులు నిర్వహిస్తున్నారు. తన విజయంలో తన కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలియజేశాడు. నవీన్ కుమార్ ను కుటుంబ సభ్యులు,బంధువులు, పలువురు నాయకులు,గ్రామస్తులు,అధ్యాపకులు,మిత్రులు అభినందించారు.

# వాయానాడ్ వరద బాధితులకు ఔషధాలు పంపించిన సేవాతత్పర నాయకులు




**శేరిలింగంపల్లి,ఆగస్టు 21: (వార్తాప్రభ)**:స్వామి వివేకానంద మెడికల్ మిషన్ ద్వారా కేరళ రాష్ట్రం వాయానాడ్ ప్రాంతం వరద బాధితులకు వైద్య సహాయం అందిస్తున్న వైద్య బృందనికి స్వామి వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షులు నందనం విష్ణు దత్త్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ సమక్షంలో ఔషాదాలు పంపడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యూత్ ను,విష్ణును,తమ వంతు సహాయం అందించిన త్రివేణి విద్య సంస్థలు మరియు శ్రీ లేపాక్షి కళాశాల యాజ్యమాన్యాలను అభినందించారు,మన దేశం లో ఎలాంటి విపత్తు సంభవించిన అందరూ సహాయం చేసి అండగా నిలవాలని మన దేశం మన ప్రజలు అనే భావన అందరికీ కలిగేలా ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# భార్యా చేతిలో వేధిస్తున్న భర్త హతం

**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (వార్తాప్రభ)**:భార్య చేతిలో భర్త హతం అయిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది.సీఐ దుర్గారామలింగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.అస్సాంకు చెందిన ఆలీ హుస్సేన్ లష్కర్(30) భార్య రుస్తానా తో కలిసి హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ లోనివానం రోజువారి కూలి పనులు చేస్తూ జీవనంసాగిస్తున్నారు.అయితే ఆలీ రోజు తాగి వచ్చి భార్య రుస్తానా ను నిత్యం వేధిస్తున్నాడు.భర్త ప్రవర్తనకు ఆమె విసిగి వేసారిపోయింది. అయితే మంగళవారం రాత్రి కూడా ఆలీ తప్పతాగి వచ్చి భార్య రుస్తానా ను పిల్లలనుకొట్టడంతో విసిగిపోయిన రుక్సనా తన మెడ లో ఉన్నచున్నీతో ఊపిరి ఆడకుండా చేసి చంపేసింది.కాగా మృతునికి ముగ్గురు సంతానం ఉన్నారు.మృతుని సోదరుడు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు



**జవహార్ నగర్,ఆగస్టు,21:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలను బుధవారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకాంత్ యాదవ్ ను ఘనంగా శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిద వెంకటేష్, భాష పల్లి రమేష్ చారి రమేష్ చారి, కిషోర్, ఎం. రవి, బచ్చుల వీరస్వామి, భాస్కర్ గౌడ్, కిరణ్, బి. శ్రీను, భరత్ గౌడ్, రాము, బి చింటూ, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## సంపద సృష్టిస్తున్న బాబు... నేర్చుకోవాల్సిందే !

సంపద అంటే ఏమిటి చేతిలో డబ్బు ఆడడం. అంతే కాదు ఉన్న రూపాయి ఖర్చు కాకుండా జాగ్రత్త చేయడం. ఇలా రెండిందాలుగా సంపద సృష్టి జరుగుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు సభల్లో మాట్లాడుతూ తాను సంపద సృష్టించి అభివృద్ధి సంక్షేమం రెండూ అందిస్తాను అని చెప్పేవారు. దానిని ఆనాటి అధికార వైసీపీ నేతలు ఎద్దేవా చేసేవారు. ఇపుడు కూడా అంటున్నారు. అధికారంలోకి వచ్చిన బాబు సంపద ఎక్కడ సృష్టిస్తున్నారు అని నిలదీస్తున్నారు. బాబు కొత్త రూపాయిని సృష్టించేందుకు ప్రయత్నాలు అయితే మొదలెట్టారు. ఫలితాలు రావడానికి చాలా టైం పడుతుంది. అయితే అదే సమయంలో బాబు రెండో మార్గాన ఉన్న రూపాయి జారిపోకుండా జాగ్రత్త పడుతున్నారు. అదే సమయంలో సంక్షేమం అభివృద్ధి విషయాల్లో ప్రయారిటీ ప్రాతిపదికన డెసిషన్స్ తీసుకుంటున్నారు. ఏపీలో అన్నా క్యాంటీన్లను చంద్రబాబు ఇటీవల ప్రారంభించారు. వాటిని వంద దాకా ఓపెన్ చేశారు. మరో వంద కూడా రానున్న రోజులలో స్టార్ట్ చేస్తారు. దీనికి ఏటా అయ్యే ఖర్చు 250 కోట్ల రూపాయలు అయితే ఇక్కడే బాబు తెలివిగా ఆలోచిస్తున్నారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణ భారం ప్రభుత్వం మీద పడకుండా శాశ్వతంగా అవి తమ మానాన నడిచేలా ఆయన ధనవంతులను పిలిచి మరీ విరాళాలను సేకరిస్తున్నారు. ఈ విధంగా పెద్ద ఎత్తున విరాళాలు సమకూరితే దాంతో కార్పస్ ఫండ్ ని ఏర్పాటు చేస్తే అన్న క్యాంటీన్లు దివ్యంగా కొనసాగుతాయి. సర్కార్ కి మంచి పేరు వస్తుంది. పేదలకు పట్టెడు అన్నం దొరుకుంతుంది అన్నది బాబు మార్క్ ప్లాన్. ఒక అన్న క్యాంటీన్ కి ఒక రోజుకు పాతిక నుంచి ముప్పయి వేల రూపాయలు ఖర్చు అవుతుంది అన్నది లెక్క. ఈ విధంగా రెండు వందల అన్న క్యాంటీన్లకు ఒక రోజుకు అయ్యే ఖర్చు 50 లక్షల దాకా అవుతుంది. ఇలా లెక్క వేసుకుంటే నెలకు పదిహేను కోట్లు ఏడాదికి 200 కోట్లు గా లెక్క. అయితే ఈ మొత్తాన్ని పూలప్ చేయడం ద్వారా కార్పస్ ఫండ్ ని సృష్టిస్తే ఆ వడ్డీతో ఈ క్యాంటీన్లను నడపవచ్చు అన్నది ఒక లెక్క. అందుకోసమే బాబు కార్పోరేట్ శక్తులను పెద్దలను విరాళాల కోసం పిలుస్తున్నారు. అంతా వచ్చి తలా కాస్తా సాయం చేస్తే మొత్తం ఖర్చు పోతుంది. లేకపోయినా సర్కార్ కి సగానికి సగం ఖర్చు తగ్గుతుంది. అంటే ఒక సంక్షేమ పథకం అద్భుతంగా నడుపుతూ సర్కార్ పెద్దగా భారం పెట్టుకోకుండా ఎలా చేయాలో బాబు చూపిస్తున్నారు అన్న మాట. మరి ఇది సంపద సృష్టి కాదా అని టీడీపీ నేతలు అంటున్నారు. అలాగే ఏపీలోని రోడ్లను అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వానికి ఏకంగా ఎనిమిది నుంచి పది వేల కోట్లు ఖర్చు అవుతాయి. దాంతో పీపీపీ ఫోర్ అన్న విధానంలో బాబు వీటిని అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నారు. దాని వల్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. వాటిని నిర్మించిన సంస్థలు టోల్ గేట్ పెట్టినా అవి టూ వీలర్ త్రీ వీలర్స్ కి మినహాయింపు ఇచ్చేలా ప్రభుత్వం చూస్తుందని అంటున్నారు. ఇది అభివృద్ధికి బాబు వేసిన ఒక గొప్ప ఆలోచన అని అంటున్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులను కార్పోరేట్ ఆసుపత్రులకు అటాచ్ చేయడం ద్వారా అక్కడ పేదలకు ఉచితంగా వైద్యం అందించాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. దీనికి నాందిగా చిత్తూరులోని ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో ఆసుపత్రికి ఇస్తున్నారు అని అంటున్నారు. అలాగే మెడికల్ కాలేజీలను కూడా నిర్వహణ కోసం ప్రైవేట్ వారికి ఇస్తున్నారు అని అంటున్నారు. ఇలా ఖజానాకు భారం కాకుండా అదే సమయంలో పేదలకు సేవలు పోకుండా వయా మీడియాగా బాబు తీసుకుంటున్న ఈ చర్యలనే సంపద సృష్టి అంటారని టీడీపీ నేతలు చెబుతున్నారు. జగన్ సీఎం గా ఉన్నపుడు ప్రతీ దానికీ అప్పులు చేసేవారు. అవి తడిసి మోపెడు అయ్యాయని అంటున్నారు. దానికి బదులుగా బాబు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ ని ప్రోత్సహిస్తున్నారని దీని వల్ల అప్పుల బెడద నుంచి తప్పించుకోవచ్చు అని అంటున్నారు. అప్పు చేయకపోవడమే సంపద అన్నది కూడా బాబు మార్క్ థియరీ అని అంటున్నారు. –ఇక రానున్న రోజులలో ఎటూ పరిశ్రమలు వస్తాయి కాబట్టి వాటి వల్ల వచ్చే పన్నుల ఆదాయం తో కొత్త రూపాయి ఖజానాకు చేరుతుందని ఇదంతా అయిదేళ్ల కాలంలోనే జరుగుతుంది అని అంటున్నారు. మొత్తానికి ఒక ప్రభుత్వం ఒక మంచి పథకం కోసం సమాజంలోని వారిని కలుపుని పోతే ఖజానా భారం తగ్గుతుంది. ఈ విధానాలను జగన్ కూడా నాడు చేసి ఉంటే బాగుండేది అని అంటున్నారు

## కాసింత జాగ్రత్త! బిడ్డా!!



కళ్ళు లేని ఈ కామాంధులు
వావి వరుస లేని మృగాలు
కాసింత జాగ్రత్త! బిడ్డా!!
అడుగడుగునా కీచకులు
ద్వంద్వార్ధమిచ్చు పలుకులతో
కామంతో నిండిన చూపులతో
వింతగా ప్రవర్తిస్తారీ!
దానవులు ఆడపిల్లలతో
చెపుతారెన్నొ మాయ మాటలు
చూపుతారు ఎన్నెన్నొ ఎరలు
లొంగకపోతే ఖతం చేసి
చిదిమేస్తారు జీవితాలు
ఒళ్ళంతా కళ్ళు చేసుకుని
కాయమంతా కప్పుకుని
నిన్ను నీవు రక్షించుకో!!
ధైర్యాన్ని కూడగట్టుకొని
కామాంధులకు హద్దు లేదు
ఏకోశానా బుద్ధి లేదు
కఠినంగా శిక్షించే వారు
గాలించినా కానరారు
కావాలి బలమైన చట్టాలు
కాకూడదు వారికి చుట్టాలు
ఆడపిల్లలకు అండగా
ఉండాలి బ్రతుకున తోడుగా

**-గద్వాల సోమన్న**
9966414580

## బెజవాడ కనకదుర్గమ్మ కి ఖమ్మం వాసులు రూ 3 లక్షల 25 వేలు విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై బుధవారం మామిళ్ళగూడెం, ఖమ్మం కు చెందిన జి కోటేశ్వర రావు, నిర్మల దంపతులు రూ. 1,75,000/- లను ఆలయ స్వర్ణ తాపడం పనుల నిమిత్తం మరియు రూ. 1,50,000/-లను శ్రీ అమ్మవారి ఆలయం నందు జరుగు శాశ్వత అన్నదానమునకు విరాళముగా ఆలయ అధికారులను కలిసి అందజేశారు. ఆలయ అధికారులు వీరికి శ్రీ అమ్మవారి దర్శనం, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించగా ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యం

**పీలేరు ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమని పీలేరు ఎస్ఐ బాలక్రిష్ణ నాయుడు తెలిపారు. బుధవారం పీలేరు పట్టణంలో బోదేషా వలి ఆధ్వర్యంలో బిస్మిల్లా ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఆ సమావేశానికి ఎస్ఐ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ఎందరో ప్రమాదాలకు కారణం అవుతున్నారని ఆయన అన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి-డి.ఎస్.పి!!!





**మచిలీపట్నం ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బుధవారం నగరంలో ఇటీవల జరుగుతున్న వరస దోపిడీలకు పాల్పడుతున్న దొంగలను త్వరలోనే పట్టుకుంటామని నగర డి.ఎస్.పి తెలిపారు. కొంతమంది అంతరాష్ట్ర ముఠా నగరంలో తిరుగుతున్నారని వారు దోపిడీ ,దొంగతనాలకు పాల్పడుతూ నగరంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లను రెక్కీ నిర్వహించి వాటిని దోచుకుంటున్నారని, ఎవరు లేని ఇళ్లె దొంగల లక్ష్యమని నగర డిఎస్పి అబ్దుల్ సుభాని అన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ శుభ కార్యములకు లేక ఆసుపత్రులకు పలు రకాల పనుల మీద ఇళ్లను వదిలి వెళుతున్న ప్రజలకు తమ ఇండ్లలో విలువైన వస్తువులు (బంగారం,వెండి, నగదు లాంటి) ఇంటిలో ఉంచవద్దని వాటిని తమతోపాటే తీసుకువెళ్లాలని లేక బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని డిఎస్పి తెలిపారు. కాగా పలు రకాల పనుల మీద ఇండ్లను వదిలి వెళుతున్న యజమానులు తమ సమాచారాన్ని తమ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకొని తగిన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి. అపరిచితుల కదలకపై పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని, నగరంలో దొంగతనాలు జరిగే పలు ప్రాంతాల ప్రజలలో విలువైన వస్తువుల భద్రతపై పోలీసులు అవగాహన కల్పించాలని కోరుకుంటున్నారు.

# సందిరెడ్డి వారి నూతన వధువును ఆశీర్వదించిన కోటపాటి, దారపనేని, మేడసాని



**కనిగిరి ఆగస్టు 21 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన సందిరెడ్డి శంకర్, పద్మ దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి శ్రావణి, సిరిసిల్ల గ్రామానికి చెందిన కుందూరు సుబ్బారావు, రవణమ్మ ల ప్రథమ పుత్రుడు నాగేంద్రబాబుల వివాహ వేడుకలు గురువారం జరగనున్న సందర్భంగా బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మేడసాని వెంకటేశ్వర్లు, రాయవరపు మాలాద్రి చౌదరి, మాజీ ఎంపీటీసీ ఝాన్సీ, నూతన వధువును అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కోటపాటి నరసింహారావు, గోగినేని వెంకటేశ్వర్లు,మహంకాళి ప్రకాష్ రావు, ఉప్పు గండ్ల లెనిన్ బాబు, తెలజాల ప్రసాదు, సంధి రెడ్డి మల్లికార్జున, పచ్చ జయమ్మ, మద్దినేని రఘు, సంధి రెడ్డి శశి బాబు, సంధి రెడ్డి వారి కుటుంబ సభ్యులు, రాయవరపు వారి కుటుంబ సభ్యులు, మేడసాని వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని వధువు కు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

# చట్టపరమైన అనుమతులతో ప్లాట్ల వ్యాపారం చేస్తున్నాం!

## ఎస్బిఎస్ డెవలపర్స్ నిర్వాహకులు.



**పొదలకూరు ఆగష్టు 21 (వార్తాప్రభ)** చట్టపరమైన అన్ని అనుమతుల తోనే పొదలకూరులో ప్లాట్ల వ్యాపారం చేస్తున్నట్లు ఎస్బిఎస్ డెవలపర్స్ నిర్వాహకులు సోమా భాస్కర్ మలిశెట్టి శివశంకర్ అన్నారు. బుధవారం స్థానిక స్వర్ణ లేఅవుట్ లోని వారి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే సమయంలో చట్టపరమైన అనుమతుల విషయంలో కాస్త జాప్యం చేసిన విషయం వాస్తవమేనంటూ ప్రజల నుండి క్షమాపణ కోరారు. సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనల మేరకు ప్రస్తుతం ఆర్డీఓ అనుమతి నుడా అనుమతి పంచాయతి అనుమతితో పాటు అన్ని అనుమతులు తీసుకున్నా మన్నారు. అలాగే లేఅవుట్ లో వుండాల్సిన కనీస వసతులు అన్ని ఏర్పాటు చేశామన్నారు. కొందరు రాజకీయ స్వార్ధం కోసం తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు అలాంటి పుకార్లు నమ్మొద్దన్నారు. అనుమతుల కోసం అధికారులకు నాయకులకు లంచాలు ఇచ్చామని మాపై అభియోగాలు వస్తున్నాయని వాటిలో వాస్తవం లేదన్నారు.

# విద్యాబుద్ధులు నేర్పాల్సిన లెక్కలు మాస్టారు విద్యార్థినిలు పట్ల వికృత చేష్టలు

- గాడి తప్పిన లెక్కల మాస్టారు చెంప ఛెళ్లు మనిపించిన ప్రైవేటు స్కూల్ ప్రిన్సిపాల్
- ఆపై కొత్తపేట పోలీసులకు అప్పగింత పోలీసుల అదుపులో కీచక టీచర్

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ ఐ ఓ సి పెట్రోల్ బంకు పక్కన ఉన్న ఓ ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థలో లెక్కలు మాస్టారు 8,9,10 , వ, తరగతి విద్యార్థినిలు పట్ల గత కొంతకాలంగా వికృత ( "బ్యాడ్ టచ్") చేష్టలతో ఇబ్బందులు పెడుతున్నాడు. ప్రిన్సిపాల్ తో,ఇంట్లొ వాళ్ళతో చెప్పలేక మానసిక వేదన అనుభవిస్తున్న బాధిత బాలికలు బుధవారం తమవేదనలు తల్లిదండ్రులు ముందుంచారు. వారిలో కొందరు స్కూలోనే ఏడవడం చూసిన సహచర విద్యార్థినిలు గచ్చి గచ్చి అడుగ్గా అసలు విషయం బహిర్గతమైయ్యింది. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు స్కూలుకు చేరుకుని సమస్యని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె నిందితుడ్ని తన ఛాంబరుకి పిలిపించి చెంప ఛెళ్లు మనిపించింది. తల్లిదండ్రులు నిగ్గదీయడంతో స్కూల్ సిబ్బంది సాయంతో నిందితుడ్ని కొత్తపేట పోలీసులకు అప్పగించారు. బాధిత బాలిక తల్లిదండ్రులు రాతపూర్వకంగా పిర్యాదు చేయగా కొత్తపేట సి ఐ ఎస్ కొండలరావు స్వయంగా దర్యాప్తు చేస్తున్నారు.

# సామాజిక వర్గాలకు షర్మిల దూరమా..?

**అమరావతి ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఒంటరిగానే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఒంటరిగానే ముందుకు సాగుతున్నారు. ఎక్కడా కూడా పెద్దగా ఎవరినీ కలుపుకుని పోవట్లేదు. తనకు వచ్చిన ఆలోచనను తాను మెచ్చిన నిర్ణయాన్ని నేరుగా అమలు చేసేందుకు లేదా అధిష్టానానికి చెప్పి ఒప్పించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. అలాగే వ్యవహరిస్తున్నారు కూడా. ఇది కీలకమైన సామాజిక వర్గాలకు ఇబ్బందిగా మారింది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గం అండగా ఉంది. రెడ్డి సామాజిక వర్గం లేకపోతే కాంగ్రెస్ పార్టీ అసలు లేనేలేదనే మాట అప్పుడు వినిపించింది. ఇప్పుడు కూడా అదే వినిపిస్తోంది. అలాంటి రెడ్డి సామాజిక వర్గాన్ని చేరువ చేసుకోవడంలో షర్మిల పూర్తిగా విఫలమవుతున్నారు. ఇప్పటివరకు ఉన్న పాత రెడ్లు కూడా దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. నిజానికి 2014- 2019 ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం జగన్మోహన్ రెడ్డిని నమ్ముకుని ఆయన వెంట నడిచింది. ఆయనకు అండగా నిలబడింది. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు వారు ఆర్థికంగా వ్యక్తిగతంగా కూడా వైసీపీకి ఎంతో ఉపకరించారు. అయితే ఆయన అనుసరించిన విధానాలను గమనించి 2024 ఎన్నికల్లో ఆయనకు దూరమయ్యారు. ఈ నే పథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ షర్మిలకు పగ్గాల అప్పగించింది. వైసీపీకి దూరమైన రెడ్డి సామాజిక వర్గం ఓట్లను, రెడ్డి సామాజిక వర్గం నాయకులను చెరువ చేసేందుకు పార్టీని బలోపేతం చేసేందుకు ఆమె ఉపకరిస్తారని భావించింది. కానీ ఇప్పటివరకు ఒక్కసారంటే ఒక్కసారి కూడా నేరుగా రెడ్డి సామాజిక వర్గం నాయకులతో కానీ వారి సమస్యలను తెలుసుకోవడంలో గాని షర్మిల ప్రయత్నం కూడా చేయలేదు. దీంతో ఇప్పుడు వైసీపీకి దూరమైన రెడ్డి సామాజిక వర్గం ఇతర పార్టీల వైపు ముగ్గు చూపుతున్నారే తప్ప షర్మిల వైపు రాకపోవడం, షర్మిలకు మద్దతుగా మాట్లాడకపోవడం, షర్మిలకు అండగా నిలబడకపోవడం ఆసక్తిగా మారింది. నిజానికి షర్మిల కనుక అందరినీ కలుపుకొని పోయి ఉంటే అప్పట్లో వైఎస్ ను అనుసరించిన రెడ్డి సామాజిక వర్గం నాయకులు ఏపీలో ఆమెను అనుసరించే అవకాశం ఉంది. కానీ ఈ చిన్న అవకాశాన్ని ఆమె సద్వినియోగం చేసుకోకపోవడంతో కీలకమైన వర్గం అంటీ మొట్టనట్టే వ్యవహరిస్తుండడం గమనార్హం.

# పివిఆర్ ఐనాక్స్ లో సందడి చేసిన నిర్మాత నిహారిక!!!





**మచిలీపట్నం ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సినీ కథానాయకిగా ,నిర్మాతగా సినీ రంగంలో ఒక ప్రత్యేకతను చాటుకున్న కొణిదల నిహారిక మచిలీపట్నం బుధవారం నగరంలో సందడి చేశారు. ఇటీవల నిహారిక నిర్మించిన చిత్రం కమిటీ కుర్రాళ్ళు సినిమా విజయం సాధించడంతో సినీ నిర్మాత, దర్శకుడు, నటీనటులు బందరు వరం సెంట్రల్ మాల్ లో నిర్వహించిన విజయోత్సవంలో పాల్గొన్నారు. మొదటిగా బందరులోని చిలకలపూడిలో కొలువై ఉన్న పాండురంగ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించారు. ఆలయ అర్చకులు నిహారికతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. కమిటీ కుర్రాళ్లు సినిమా థియేటర్ పివిఆర్ ఐనాక్స్ లో సినిమా తిలకిస్తున్న ప్రేక్షకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత కొణిదల నిహారిక మాట్లాడుతూ కమిటీ కుర్రాళ్ళు సినిమా విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త నటులను పరిచయం చేసిన నిహారిక ప్రేక్షకుల ఆదరభిమానాలు తో మరిన్ని సినిమాలు నిర్మిస్తానని అన్నారు. ఇటీవల కాలంలో చిన్న సినిమాలకు ఆదరణ పెరుగుతుందని చిన్న సినిమాలను ప్రేక్షకులు భారీగా ఆదరిస్తున్నారని దీనికి కమిటీ కుర్రాళ్ళు నిదర్శనమని నిహారిక అన్నారు. నూతన నటీనటులు సినిమా ఇండస్ట్రీ లోకి రావాలని కోరారు. త్వరలో మెగా కుటుంబ హీరోలతో భారీ బడ్జెట్ సినిమాను నిర్మిస్తానని మంచి కథ, కథనం తయారుచేసి మెగా కుటుంబంతో తను సినిమా తీయటానికి రెడీ గా ఉన్నానని అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ యదు వంశీ మాట్లాడుతూ మచిలీపట్నం సందర్శించడం తనకు ఎంతో ఆనందం కలిగించిందని కమిటీ కుర్రాళ్ళు సినిమాలోని ఒక ప్రత్యేక పాత్ర పోషించిన మణికంఠ మంచి యాక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్నాడని భవిష్యత్తులో నిర్మించబోయే సినిమాలలో తనకు ప్రత్యేక స్థానం ఉండబోతుందని అన్నారు. నిర్మాత నిహారిక తనకిచ్చిన అవకాశంతో దర్శకుడిగా ప్రేక్షకులు ముందుకు వచ్చానని ఈ అవకాశం ఇచ్చినందుకు నిహారిక కు జీవితాంతం రుణపడి ఉంటాను అని భవిష్యత్తులో మరిన్ని సినిమాలకు దర్శకత్వం వహిస్తానని అన్నారు. కమిటీ కుర్రాళ్ళు డెబ్యూ మూవీతో మచిలీపట్నం నుండి వెండితెరకు పరిచయమైన మణికంఠ మాట్లాడుతూ కమిటీ కుర్రాళ్ళు సినిమాలో తనకు అవకాశం ఇచ్చిన నిర్మాత ,దర్శకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కుర్రాళ్ళు చిత్ర యూనిట్, వరం సెంట్రల్ మాల్ యాజమాని రామ్ నితీష్, జనసేన పార్టీ నాయకుడు బండి రామకృష్ణ, గడ్డం రాజు , తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలపై ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన కార్యక్రమాలు!!



**మచిలీపట్నం ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలపై (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) ఎన్డీఆర్ఎఫ్ బృందం, స్థానిక అగ్నిమాపక శాఖ సిబ్బంది సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం మంగినపూడి బీచ్ రోడ్ లోని ఎస్.వి. హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 10వ బెటాలియన్, విజయవాడ టీమ్ కమాండెంట్ వీవీఎన్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణ చర్యలపై మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుకోని ప్రమాదాలు, వరదలు, పిడుగులు, భూకంపాలు, తుపాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో చేయవలసినవి, చేయకూడనివి ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక దళం ప్రదర్శించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలు పాటించవలసిన పద్ధతులు, ప్రథమ చికిత్స, సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్), అగ్ని ప్రమాదాలు, ప్రాణ ఆస్తి నివారణ చర్యలపై గణేష్ రెడ్డి, షేక్ బాషా ఆచరణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ పింటు నంది, అగ్నిమాపక శాఖ ఎస్ఐ జకరియా, తహసిల్దార్ మధుసూదనరావు, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కు అభినందనలు తెలిపిన నగర ప్రముఖులు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్సీ భాద్యతలు చేపట్టిన మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ బుధవారం విజయవాడ నగరానికి



రాగా ఆయనకు నగర ప్రముఖులు, అభినందించారు, అలాగే శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మధ్యాహ్నాం బందర్ రోడ్డు లో ఉన్న హెటల్ లెమన్ ట్రీ పార్క్ లో ఎమ్మెల్సీ గా నూతనంగా ఎన్నికైన బొత్స సత్యనారాయణ ని కలిసి అభినందనలు తెలియజేశారు. కలిసిన వారిలో సీనియర్ కాపు నాయకులు,వైసీపీ నాయకులు పొదిలి చంటి బాబు. దుర్గా బ్యాంకు మాజీ చైర్మన్ కొరగంజి భాను. దుర్గా బ్యాంకు మాజీ డైరెక్టర్ అల్లం పూర్ణచంద్రరావు (పూర్ణ)మేళం చిన్నా లు ఉన్నారు..

# రేపు ఉపాధి హామీ గ్రామ సభలు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21 (వార్తా ప్రభ ప్రతినిధి):**– మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024 – 25 సంవత్సరంలో ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 23న ఉదయం 10 గంటలకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పనులను గుర్తించుటకు ప్రతీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు జరుగుతాయన్నారు. చేపట్టాల్సిన పనుల జాబితాను తయారు చేసి వాటిని గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించి తీర్మానం నకలును మండల పరిషత్ కార్యాలయానికి అందించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆయన ఆదేశించారు.

# ఈనెల 23 న ఫెర్రీ లాంచ్ బహిరంగ వేలం

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి):**– ఇబ్రహీంపట్నం–రాయపూడి లాంచీ కు ఈనెల 23న బహిరంగ వేలం నిర్వహించనున్నారు. 13 వ తేదిన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, కృష్ణా, మచిలీపట్నం నందు నిర్వహించిన బహిరంగ వేలములో పాల్గొనిన పాటదారులు సరియైన ద్రువపత్రములు సమర్పించనందున బహిరంగ వేలమును వాయిదా పడింది. దీంతో ఈనెల ఉదయం 11.00 గంటలకు ఇబ్రహీంపట్నం– రాయపూడి ఫెర్రీకి, ఫెర్రీకి బహిరంగ వేలము నిర్వహించనున్నారు. ఈ బహిరంగ వేలములో పాల్గొను పాటదారులు వేలం నిబంధనల ప్రకారము లాంచీ/బల్లకట్టు కు సంబందించిన ఫిట్నెస్ సర్టిఫికేట్, లైసెన్సు, ఇన్సురెన్స్ మరియు సరంగు లైసెన్సు మొదలగు పూర్తి దృవపత్రములతో హాజరు కావాల్సిందిగా, మరియు నిర్ణయించబడిన ధరావతు సొమ్ము డి డి రూపములో తీసుకొని హాజరు కావలసినదిగా, ఇతర వివరములకు జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్నం కార్యాలయపు పనివేళలో సంప్రదించవలసినదిగా కోరారు.

# మెగాస్టార్ సేవా సంస్థల నియోజకవర్గ సెక్రటరీగా ముత్యాల రావు నియామకం



**కృత్తివెన్ను, ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మెగా ఫ్యామిలీ అభిమాన సంఘాల గౌరవ అధ్యక్షులు కొణిదెల నాగేంద్రబాబు, అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు యొక్క ఆదేశాల ప్రకారం అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ ప్రసాద్, మరియు ఎల్ శ్యాం ప్రసాద్, రాష్ట్ర చిరంజీవి యువత ఉప అధ్యక్షులు ఇల్లూరి సుగుణ బాబు, మరియు కృష్ణా జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు వర్రె హనుమ ప్రసాద్ తదితర నాయకులు పిన్నెంటి ముత్యాల రావు ను చిరంజీవి యువత పెడన నియోజకవర్గ సెక్రెటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సామాజిక స్పృహ కలిగి, సేవా కార్యక్రమాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ తోడుండి సహాయ సహకారాలు అందిస్తున్న మెగాస్టార్ చిరంజీవి అడుగుజాడలలో తాను నడుస్తానని పెడన నియోజకవర్గం చిరంజీవి యువత సెక్రటరీ గా నియమితులైన పిన్నెంటి ముత్యాలరావు ఈ సందర్భంగా తెలియజేశారు. నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా నియమితులైన ముత్యాలరావుకు ఎస్ కృష్ణ ప్రసాద్, ఎల్ శ్యాంప్రసాద్ , ఇల్లూరి సుగుణబాబు, వర్రే హనుమ ప్రసాద్ మరియు ఇతర ప్రముఖులు శుభాభివందనాలు తెలిపి చిరంజీవి యొక్క ఆశయాలను,సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని, అభిమానులకు మరియు ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలవాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# వైద్య విద్యార్థినిని హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలి

## నేతాజీ స్కూల్ విద్యార్థులతో ఐద్వా నిరసన ర్యాలీ

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశ వ్యాపితంగా చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి అన్నారు. ఇటీవల కలకత్తా వైద్య విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యాన్ని వ్యతిరేకిస్తూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో భవానీపురంలోని నేతాజీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు బ్యానర్ చేతబూని భవానీపురంలోని క్రాంబ్వేరోడ్డు. ఆర్టీసీ వర్కుషాపు రోడ్డు, పలు వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. వైద్య విద్యార్థినికి న్యాయం జరగాలంటూ పెద్ద పెట్టున విద్యార్థులు, ఐద్వా నాయకులు నినదించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. మహిళలకు ముఖ్యంగా విద్యార్థినులపై ఎటువంటి నేరాలు జరగకుండా పటిష్టమైన వ్యవస్థను రూపొందించాలని కోరారు.




కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన సంఘటన చాలా దుర్మార్గమన్నారు. గతంలో జరిగిన సంఘటనలపై సరైన చర్యలు లేకపోవటంతో ఇలాంటివి చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్య నియంత్రణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఐద్వా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. శ్రీదేవి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకూ మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని, వీటి నియంత్రణకు ప్రభుత్వం దేశ వ్యాపితంగా కఠిన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కుండనాల శేషుమణి, గాదె ఆదిలక్ష్మి, కె. వెంకటరత్నం, నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ కె. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ కె. అరుణ, కె. శిరీష, కె. లావణ్య, టీచర్ గాయత్రి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గడ్డమణుగు లోయ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలి -పి వి ఆంజనేయులు

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగిన గడ్డమణుగు లోయ గ్రామ ప్రజలు



**జి.కొండూరు:ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గడ్డమణుగు లోయ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి వి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గడ్డమణుగు లోయ గ్రామం మాస్టర్, గాంధీ క్యాంపు లలో నివాసం ఉంటున్న ప్రజలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జి. కొండూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడు తూ లోయ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి దుర్భర జీవితాన్ని గడుపుతు న్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం లోయ గ్రామ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని, మెడికల్ క్యాంపు నిర్వహించాలనీ,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలనీ,ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ లేని అందరికీ క్యాంపు నిర్వహించి ఇవ్వాలన్నారు. అలాగే ఇల్లు ఇళ్లస్థలం లేని ఇక్కడి ప్రజలకు ఇళ్లస్థలం ప్రభుత్వం ఇచ్చి ఇల్లు నిర్మించాలన్నారు. లోయ ప్రాంతంలో మాస్టర్ క్యాంపు, గాంధీ క్యాంపు వద్ద ఒడిస్సా కు చెందిన 62 కుటుంబాలు 30ఏళ్ల నుంచి జీవనం కొనసాగిస్తున్నా యని అన్నారు. లోయ ప్రాంతంలో జ్వరాల బారిన పడి పెద్దలు, పిల్లలు సైతం మంచాలలో మూలుగుతున్నార ని తెలిపారు. ఈ ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. పూరి గుడిసెలకు కరెంటు చార్జీలు విపరీతంగా వస్తున్నాయని కరెంటు చార్జీల భారం తగ్గించాలని, స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మహేష్ లోయ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాల ని డిమాడ్ చేశారు. అనంతరం తహశీ ల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు మండల కార్యదర్శి కె.బాలకృష్ణ, కమిటీ సభ్యులు పంది సాంబశివరావు,కోటేశ్వరరావు, ప్రసాద్ రావు,క్యాంపు నివాస ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# మళ్ళీ సర్వీసు కోసం ప్రవీణ్ ప్రకాష్ ఆరాటం..!

## ప్రభుత్వ పెద్దల అనాసక్తి
## కలిసేందుకు సమయం ఇవ్వని లోకేష్



**అమరావతి, ఆగస్టు 21::(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో ఒక వెలుగు వెలిగిన సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రవీణ్ ప్రకాష్, చంద్రబాబు సీఎం అయ్యాక, స్వచ్ఛంద పదవి విరమణకు దరఖాస్తు చేయటం, దానిని ప్రభుత్వం ఆమోదించటం జరిగింది. కానీ ఇటీవల ప్రవీణ్ ప్రకాష్, మళ్ళీ ప్రభుత్వానికి, ధరఖాస్తు చేస్తూ, తాను స్వచ్ఛంద పదవి విరమణ ధరఖాస్తు చేసేటప్పుడు, తన మైండ్ బాగా లేదని, పొరపాటుగా స్వచ్ఛంద పదవి విరమణకు ధరఖాస్తు పెట్టానని, ప్రభుత్వం కూడా ఆమోదించిందని, కానీ మళ్ళీ తనని సర్వీస్ లోకి తీసుకోవాలని దరఖాస్తు పెట్టారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా, అందుకు సుముఖం గా వున్నారని ఒక వైపు ప్రచారం జరుగుతోంది. అదేమీ లేదని ప్రభుత్వ వర్గాలు ఖండిస్తున్నాయి. ఒకసారి స్వచ్ఛంద పదవి విరమణకు, ప్రభుత్వం ఆమోదం తెలిపాక, మళ్ళీ సర్వీస్ లోకి తీసుకునే అధికారం ముఖ్యమంత్రికి ఉంటుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు చెబుతున్నారు. ప్రవీణ్ ప్రకాష్ ధరఖాస్తు పెట్టారంటే, ఏదో జరగబోతుంది అని సచివాలయంలో ప్రచారం జరుగుతోంది. మరోవైపు మంత్రి లోకేష్ రెడ్ బుక్ లో ప్రవీణ్ ప్రకాష్ పేరు ఉందన్న ప్రచారంతో ఆయనను కలిసేందుకు సమయం కోరినట్లు బయటకు పొక్కింది. అంతే కాక లోకేష్ గారిని, ఒంటరిగా, ప్రవీణ్ ప్రకాష్ కలిసినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. కానీ అది నిజం కాదు.

# వైకాపా కేంద్ర కార్యాలయానికి పోలీసుల నోటీసులు

**అమరావతి: ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయానికి పోలీసులు నోటీసులు అంటించారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి రోజు సీసీ ఫుటేజ్ సమర్పించాలని నోటీసులు ఇచ్చారు. ఘటన జరిగిన రోజు వైకాపా కార్యాలయం నుంచి ఎవరెవరు బయల్దేరారనే అంశంపై పోలీసులు విచారణ చేపట్టారు. 2021 అక్టోబర్ 19 నాటి సీసీ ఫుటేజ్ సమర్పించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మరోవైపు ఇదే ఘటన కు సంబంధించి వైకాపా నేత దేవినేని అవినాష్‌కు పోలీసులు నోటీసులిచ్చారు. గుణదలలోని ఆయన ఇంటికి అంటించారు. తాము చెప్పిన రోజు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# రాజధాని నిర్మాణం, అన్న క్యాంటీన్లకు రూ.2 కోట్ల విరాళం ఇచ్చిన పారిశ్రామికవేత్త ఠాగూర్

- రాజధానికి రూ.10 లక్షలు విరాళం ఇచ్చిన ఎన్వీ నారాయణ రెడ్డి
- అభినందించిన సీఎం చంద్రబాబు

**ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్నక్యాంటీన్, అమరావతి రాజధాని నిర్మాణానికి పలువురు విరాళాలు అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బుధవారం సచివాలయంలో కలిసి చెక్కులు అందించారు. విజయవాడకు చెందిన పారిశ్రామిక వేత్త, డీఆర్ఎన్ ఠాగూర్ గ్రూప్ చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్ అమరావతి రాజధాని, అన్న క్యాంటీన్ లకు కోటి రూపాయలు చొప్పున రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. కడప జిల్లా, పాయసం పల్లెకు చెందిన ఎన్వీ నారాయణ రెడ్డి రాజధానికి రూ.10,00,116ను విరాళంగా అందించారు. రాజధానిలో భాగస్వామ్యం కావాలనే స్ఫూర్తితో, పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ కు చేయూతను ఇవ్వాలనే మంచి ఆలోచనతో విరాళం ఇచ్చిన రవీంద్రనాథ్ ఠాకూర్, ఎన్వీరమణారెడ్డిలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.



# జర్నలిస్టుల మీద దాడులను సహించం..

## – పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా హామీ





**పామర్రు ,ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జర్నలిస్టుల మీద దాడులను సహించేది లేదని, తెలుగుదేశం ప్రభుత్వం జర్నలిస్టుల ను అండగా ఉంటుందని పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా చెప్పారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసిన ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులతో ఎమ్మెల్యే కుమార్ రాజా పలు విషయాలపై చర్చించారు. రెండు రోజుల క్రితం పామర్రు ఎన్టీవీ రిపోర్టర్ వెంకట్ పై జరిగిన దాడిని ఆయన దృష్టికి తీసుకువెళ్ళగా తక్షణమే స్పందించారు. జర్నలిస్టు మీద ఎవరు దాడి చేసినా సహించేది లేదని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం కూడా ఇలాంటి దాడుల పట్ల తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. రిపోర్టర్ వెంకట్ కు న్యాయం చేస్తామని, దోషులను చట్టపరంగా శిక్షిస్తామని కుమార్ రాజా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే సోమేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, నాయకులు తలశిల నాగేశ్వరరావు, స్థానిక పాత్రికేయులు నాగరాజు, బాధిత రిపోర్టర్ వెంకట్ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

---

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S. No. 71/2024**

మధ్య :
బండారు ట్విషా .... వాది
మరియు
బండారు రాజాదుర్గారావు మరియు 4 ఇతరులు. ... ప్రతివాదులు

To
ప్రతివాదులు D-2 to D-4 :
D-2 : బండారు క్రిష్ణవేణి, W/o. శ్రీధర్, R/o.8/130–3, కొలుకుల వారి వీధి, పెడన, క్రిష్ణాజిల్లా.
D-3 : బండారు సుధాకర్, S/o. బండారు రాజాదుర్గారావు, R/o. విల్లా 511, సింఫనీ పార్క్ హెూమ్స్, రోడ్ నెం. 8, శ్రీరామ్ నగర్, బీరంగూడ, పఠాన్‌చెర్వు, హైదరాబాద్, తెలంగాణ.
D-4 : బండారు రవీంద్ర, S/o.బండారు రాజాదుర్గారావు R/o. 8/149–3, సింగరాజు రెడ్డప్ప వీధి, బంటుమిల్లి రోడ్, పెడన, క్రిష్ణాజిల్లా.

పై నెంబరు O.S. 71/2024లో 2, 3, 4వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం ది. 05–09–2024నకు వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10–30 ని.లకు స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలంగా తెలియజేయటమైనది

**వాయిదా తేది : 05/09/2024**
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
**O.S.A. శివకుమార్**
వాది తరపున అడ్వకేట్
మచిలీపట్నం.
20–8–2024

---

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S. No. 18/2024**

Between :-
క్షత్రి నిర్మల & అదర్స్ ... వాదులు
మరియు
గాధంశెట్టి నాగ సాంబశివరావు & అదర్స్ ... ప్రతివాదులు

To
ప్రతివాదులు : 2, 3, 4 :
D-2 : విన్నకోట నాగేశ్వరరావు, S/o. (లేటు) బాబూరావు, డోర్ నెం.4/994-A, రాజుపేట, మచిలీపట్నం.
D-3 : విన్నకోట వీరబ్రహ్మం, S/o. విన్నకోట నాగేశ్వరరావు, డోర్ నెం. 4/994-A, రాజుపేట, మచిలీపట్నం.
D-4 : కరణం శివ నాగజ్యోతి, D/o. విన్నకోట నాగేశ్వరరావు డోర్ నెం. 4/994-A, రాజుపేట, మచిలీపట్నం

పై నెంబరు దావాలో 2, 3, 4వ ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం ది. 11–09–2024నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10–30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షముగా తదుపరి గ్రంథములు జరిపించబడును.

**వాయిదా తేది : 11–09–2024**
(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
**D. నారాయణ మూర్తి**
**B. వెంకటేశ్వర్లు**
వాది తరపున అడ్వకేట్స్
మచిలీపట్నం.
20–08–2024

---

**ప్రకటన**

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**E.P. No. 11/2024**
**In**
**O.S. No. 23/2022**

Between :-
K. Mohan Viswanadh ... D.Hr
And
Adapa Madhavi ... J.Dr
To
J.Dr :- Adapa Madhavi,
W/o. Nagaraju, D.No. 6-1-207,
Flat No. 507,
Medasani Venkaiah(Chittaiah)
Vari Street, Penamaluru,
Thadigadapa Municipality,
Penamaluru Mandal,
Vijayawada.

పై నెంబరు E.P. లో J.Dr గార్కి పై నెంబరు E.P. లో Sale Notice (O 21 R 64 & 66 CPC) అమలు నిమిత్తం ది.06–09–2024వ తేదీకి వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10–30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీకు పరోక్షముగా తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 06–09–2024**
(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
**M. Suresh Babu**
**Advocate for D.Hr**
మచిలీపట్నం.
20–8–2024

---

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**F.D.P. No. 10/2023**
**In**
**O.S. No. 16/2008**

Between :-
ఒడుగు తాతారావు ... పిటీషనర్
మరియు
ఒడుగు పుండరీకాక్షుడు (Died) & అదర్స్ ... రెస్పాండెంట్స్

To
7వ రెస్పాండెంట్ :
ఒడుగు మహాలక్ష్మమ్మ, W/o. (లేటు) పరమేశ్వరుడు, కానూరుపల్లెపాలెం, కానూరు గ్రామం, బందరు మండలం.

పై నెంబరు F.D.P. No. 10/2023 In O.S. No. 16/2008లో 7వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం ది. 10–09–2024నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10–30 ని.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీకు పరోక్షముగా తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 10–09–2024**
(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
**సోడిశెట్టి బాలాజీరావు**
పిటీషనర్ తరఫున అడ్వకేట్
మచిలీపట్నం.
20–8–2024

---

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**

**A.S. No. 120/2023**

Between :-
మోకా పాండు రంగారావు ... అప్పెలెంట్
మరియు
L.I.C. of India (I &H., P.F.) & అదర్స్ ... రెస్పాండెంట్స్

To
2వ రెస్పాండెంట్ :
లింగం శ్రీనివాస్, S/o. నరసింహారావు, ముస్తాఖాన్ పేట, మచిలీపట్నం, క్రిష్ణాజిల్లా.

పై నెంబరు అప్పీలులో 2వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం ది. 03–09–2024నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10–30 ని.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలంగా తెలియజేయటమైనది.

**వాయిదా తేది : 03–09–2024**
(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
**సోడిశెట్టి బాలాజీరావు**
అప్పెలెంటు తరపున న్యాయవాది
మచిలీపట్నం.
20–8–2024



# సరికొత్తగా 'సినీమాయ





విజయ్, అనీష్‌బీ రోహిత్, ఆశా, సస్మిత, రిత తదితరులు ప్రధాన తారాగణంగా రూపుదిద్దుకున్న సినిమా 'సినీమాయ'. రాజాసాగి సత్యనారాయణరావు (కుర్రబాబు) నిర్మాతగా, గిరి చిన్నా దర్శకత్వంలో అనగా దేవి మూవీస్, అరకు సినీ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కింది. డిఒపి ఎస్.ప్రసాద్, జయసూర్య, ఎడిటింగ్ పి.శ్యామ్‌కుమార్, సంగీతం ప్రమోద్‌కుమార్ పరిసర్ల అందించారు. విశాఖపట్టణం, అరకు, ఎస్.కోట తదితర ప్రాంతాల్లో తుది షెడ్యూల్‌ను పూర్తిచేశారు. ఒక సినిమా తీయాలంటే దర్శకుడికి ఎదురయ్యే ఆటంకాలు, షూట్‌సెట్‌లో ఎదురయ్యే సమస్యలు,అవమానాలు, స్నేహితులు, కుటుంబ సభ్యుల ఒత్తిళ్లు ఏ విధంగా ఉంటాయనే ఇతివృత్తంలో ఈ సినిమాను తీశారు. నిజ జీవితాల్లో జరిగే సంఘటనల ఆధారంగా ఇందులో సన్నివేశాలు ఉంటాయి. ఈ సినిమా ప్రతి కళాకారుడికి హార్ట్ టచింగ్‌గా ఉండేలా తీర్చిదిద్దారు, మ్యూజికల్ హిట్ గ్యారంటీ అని తమ సినిమా ఖచ్చితంగా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని దర్శకుడు గిరి చిన్నా , నిర్మాత రాజాసాగి సత్యనారాయణరాజు (కుర్రబాబు) తెలిపారు. సింహాచలం ఆలయంలో జిఎస్‌టి కమిషనర్ గజపతి వర్మ గౌరవ దర్శకత్వం వహించగా, మణి వర్మ క్లాప్ కొట్టి ఈ సినిమా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రొడక్షన్ నం.2గా తెరకెక్కనున్న ఈ సినిమా గత కొన్నిరోజులుగా రెగ్యులర్ షూటింగ్ పూర్తిచేసుకుందని రాజు, గిరి చిన్నా తెలిపారు. డిఒపి ప్రసాద్, ఎడిటింగ్ పి.శ్యామ్‌కుమార్, కొరియోగ్రాఫర్ చైతన్య, పృధ్వీ రాజ్, రాజారెడ్డి, పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులు జాతీయ స్కాలర్షిప్ కొరకు సకాలంలో దరఖాస్తులు సమర్పించాలి

**కామారెడ్డి, ఆగస్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లాలోని అర్హులైన దివ్యాంగ విద్యార్థులు ఉన్నత విద్య కొరకు జాతీయ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు సకాలంలో సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి బావయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. మహిలలు పిల్లలు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ క్రింద దివ్యాంగుల సాధికారత విభాగం ద్వారా జాతీయ స్కాలర్షిప్ పోర్టల్ నందు దివ్యాంగుల ఉన్నత విద్యకు మూడు రకాల స్కాలర్షిప్ లు అందించడం జరుగుతుందని, 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్, ఇంటర్ నుంచి పిజి వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్, గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ లేదా డిప్లమా కోసం టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ అందిస్తామని అన్నారు.

# థర్డుపార్టీ ఏజన్సీల వల్లే కంపెనీల్లో భద్రతా ప్రమాణాలు సన్నగిల్లాయి

**అనకాపల్లి సెజ్ లో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు తక్షణ సహాయ చర్యలు అందజేస్తున్నాం**

**రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ , భీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**అమరావతి, ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన థర్డ్ పార్టీ ఏజన్సీ విధానం కారణంగానే కంపెనీల్లో భద్రతా ప్రమాణాలు సన్నగిల్లి ప్రమాదాలకు దారితీస్తున్నాయని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ , భీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లో రియాక్టర్ ప్రేలడం వల్ల జరిగిన అగ్నిప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మట్లాడుతూ బాధితులకు తక్షణ సహాయక చర్యలు అందజేస్తున్నట్లు తెలిపారు. అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా అడ్వాన్సుడ్ సైన్సెస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ రియాక్టర్ ప్రేలిన ప్రమాదంలో గాయపడిన వారిని తక్షణ సహాయక చర్యల్లో భాగంగా దగ్గరిలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స అందజేయడం జరుగుతున్నదన్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకుని సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో థర్డ్ పార్టీ ఏజన్సీ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల కంపెనీల్లో భద్రతా ప్రమాణాలు పూర్తిగా సన్నగిల్లాయన్నారు. కార్మిక శాఖ పూర్తి స్థాయిలో నిర్వీర్యానికి గురైందన్నారు. విశాఖపట్నంలో దళారీ వ్యవస్థ ఎక్కువగా ఉందన్నారు. ఇ.ఎస్.ఐ. ఆసుపత్రుల నిర్వహణ కూడా పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేయడం జరిగిందని, కేంద్ర నిధులను కూడా సక్రమంగా వినియోగించుకో లేకపోవడం జరిగిందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అందాల్సిన రాయితీలను, సంక్షేమ పథకాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈ సమస్యలను అన్నింటినీ సరిదిద్దేందుకు అధికారులతో పలు మార్లు సమీక్షలు నిర్వహిస్తూ కార్మిక శాఖలో పూర్వవైభవాన్ని తీసుకు వచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# బీసీ ల కోసం బీసీ న్యాయవాదులు పోరాడాలి

**ఐఎల్ పి ఎ నాయకులు సాయిని నరేందర్**

**సూర్యాపేట బార్ అసోసియేషన్ లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**సూర్యాపేట, ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** బి.సి హక్కుల కోసం చట్టం, న్యాయం, రాజ్యాంగం తెలిసిన బీసీ న్యాయవాదులు పోరాడాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. బీసీ హక్కుల సాధన ఉద్యమంలో బీసీ న్యాయవాదులను భాగస్వాములను చేయడం కోసం ఈ నెల 25 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ న్యాయవాదుల సదస్సును పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యపేట బార్ అసోసియేషన్ లో బార్ ప్రధానకార్యదర్శి డి మల్లయ్య అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా 60 శాతం పైగా జనాభా కలిగిన బీసీ ప్రజలను ఇంకా మనుషులుగా గుర్తించడం లేదని, జనగణన కోసం 70 ఏండ్లుగా ఎన్ని పోరాటాలు చేసినా నేటికీ బీసీ జనాభా లెక్కలు చేయడం లేదని, జనాభా లెక్కలు చేయకుండా బీసీ లకు రిజర్వేషన్లు పెంచి కోర్టులల్లో వీగిపోయేలా చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలంలో జరిగిన జనగణన తర్వాత ఇప్పటికీ జనగణన జరగలేదని, కుల జనగణన, చట్టసభల్లో బీసీ వాటా సాధన ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో కుల జనగణన – ఒబిసి ల అభివృద్ధి, జనాభా దామాషా ప్రకారం అవకాశాలు – సామాజిక న్యాయం, మహిళా కోటాలో బి.సి మహిళా వాటా, బీసీ ఓటర్ల బానిసత్వం – పాలక వర్గాల ధోరణి అనే నాలుగు అంశాలపై ప్రముఖులైన బీసీ కమీషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణ మోహన్, కర్ణాటక హై కోర్టు న్యాయవాది ఎస్ బాలన్, పూనే న్యాయవాది వాసంతి నల్వడా, ప్రొఫెసర్ సింహాద్రి, మధ్యప్రదేశ్ న్యాయవాది వినాయక్ ప్రసాద్ లాంటి వారు ఈ సదస్సులో బీసీ ల స్థితిగతులు, భవిషత్ ఉద్యమం పట్ల ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి మల్లయ్య మాట్లాడుతూ దేశంలో దోపిడీకి గురవుతున్న మెజార్టీ సమాజం ఐక్యతతో ముందుకు సాగినప్పుడే హక్కుల సాధించవచ్చని ఆ దిశగా ఐ ఎల్ పి ఎ చేస్తున్న కృషి చాలా గొప్పదని అన్నారు. ఈ నెల 25 న హైదరాబాద్ లో జరుగు ఒబిసి న్యాయవాద సదస్సులో న్యాయవాదులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది హస్సేన్ మాట్లాడుతూ బహుజన సమాజంలో మెజార్టీ ప్రజలైన బీసీ హక్కుల కోసం ఎన్ని పోరాటాలు జరిగినా, ఎన్ని నివేదికలు సమర్పించినా, ప్రధాన రంగాలైన న్యాయ వ్యవస్థ, రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో నేటికీ బీసీ లకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సామాజిక న్యాయ సమరంలో న్యాయవాదులు ముందుండాలని, బీసీ సమాజం ఐక్యతగా సాగి చట్టసభల్లో, న్యాయ వ్యవస్థలో వారి వాటా వారు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ వి సత్యనారాయణ పిళ్ళై, కాకి రాంరెడ్డి, కొంపెల్లి లింగయ్య, కోక రంజిత్ కుమార్, బి అనిల్, ఎల్ సుభాషిణి, చందన, అశోక్, అనిల్ కుమార్, సుధాకర్, పరమేష్, బాగాల నరసింహ, బి వెంకట్ రత్నం, ఎ వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఆలస్యం

**■ అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే ఆ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసే చర్యలు చేపట్టాం ■ అధికారుల అంచనా మేరకు రెండేళ్లు కాకుండా సంవత్సరంలోనే పనులు పూర్తి చేసేందుకు చర్యలు ■ ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలంటే దాదాపు రూ.4 వేల కోట్లు అవసరం ■ జలవరుల అభివృద్ధికి తమ హయాంలో రూ.68 వేల కోట్లు వెచ్చిస్తే, గత ప్రభుత్వ హయాంలో కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే వెచ్చించడం జరిగింది ■ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి**

**డా.నిమ్మల రామానాయుడు**

**అమరావతి, ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఆలస్యమైనాయని, తాము అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే ఆ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసే చర్యలు చేపట్టడం జరిగిందని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. అధికారుల అంచనా మేరకు రెండేళ్లు కాకుండా ఒక సంవత్సరంలోనే ఆ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలంటే దాదాపు రూ.4 వేల కోట్లు అవసరమని ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్ లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకుంటూ వెలిగొండ ప్రాజెక్టు ఆలస్యానికి తమ ప్రభుత్వమే కారణమంటూ నిందలు వేయడాన్ని ఖండించారు. జలవరుల అభివృద్ధికి గతంలో తమ హయాంలో రూ.68 వేల కోట్లు వెచ్చిస్తే, గత ప్రభుత్వ హయాంలో కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే వెచ్చించడం జరిగిందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజక్టు పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సంలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశాన్ని పరిశీలించమని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాకు త్రాగు,సాగు నీటిని సాధ్యమైనంత త్వరగా అందించే విధంగా యుద్ధ ప్రాతిపధకన చర్యలు చేపట్టడమైందన్నారు. వెలిగొండ హెడ్ రెగ్యులేటర్ పనులు, మొదటి, రెండవ టన్నల్ లైనింగ్ పనులు, ఫీడర్ కెనాల్ స్ట్రక్చర్, లైనింగ్ పనులకు మరియు నిర్వాశితులకు ఆర్ అండ్ ప్యాకేజీ కై మొత్తం 4 వేల కోట్లు వెచ్చించాల్సి ఉందన్నారు. ఇందుకై స్టేజ్–1 లో రూ.1,422 కోట్లు, స్టేజ్–2 లో రూ.2,157 కోట్లు మరియు ఫీడల్ కెనాల్ స్ట్రక్చర్, లైనింగ్ పనులకు రూ.400 కోట్లు వెరసి మొత్తం రూ.4 వేల కోట్లు వెచ్చించి యుద్ధ ప్రాతిపదిక పనులను నిర్వహించేందుకు చర్యలు చేపట్టడమైందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పెండింగ్ పనులను ఆయన వివరిస్తూ వెలిగొండ ప్రాజెక్టు ప్రాథమిక టన్నల్ హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేయకుండా నీటిని వదిలితే టన్నల్ కే ప్రమాదం



వచ్చే పరిస్థితి ఉంటుంది అనే కనీస పరిజ్ఞానం లేకుండా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు వదల వచ్చు అని మాజీ ముఖ్యమంత్రి అనడం ఎంతో హాస్యాస్పదంగా ఉందన్నారు. మొదటి టన్నల్ కు సంబంధించి 500 మీటర్లు, రెండవ టన్నల్ కు సంబంధించి 7 కి.మి. లైనింగ్ పూర్తి కాకుండానే నిర్ధేశించిన నీటి పరిమాణాన్ని వదలడం సాధ్యం కాదు అనే విషయాన్ని కూడా అర్థం చేసుకోలేని పరిస్థితిలో గత ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. రెండవ టన్నల్ లో త్రవ్విన 2 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నల్ చివరి భాగాన వేయడం జరిగిందని, ఆ మట్టిని తొలగించ కుండా నీటిని విడుదల చేయడం సాధ్యం కాదనే కనీస పరిజ్ఞానం కూడా మాజీ ముఖ్యమంత్రి కి లేదని ఆయన విమర్శించారు. రెండవ టన్నల్ 12 వ కి.మి. దగ్గర ఉన్న టన్నల్ బోరింగ్ మిషన్ చెడిపోయి ఉంటే గత మూడు సంవత్సరాలుగా బయటకు తీసువచ్చే కనీస ప్రయాత్నాన్ని గత ముఖ్యమంత్రి చేయకపోగా, ఇప్పుడు ఆ టి.బి.ఎం.ను బయటకు తీసుకు రాకుండా ఏ విధంగా నీరు వదలగలం అని ప్రశ్నించారు. రెండవ టన్నల్ కు సంబంధించి ఇంకా 30 శాతం బెంచింగ్ పనులు నిర్వహించాల్సి ఉందని, అందుకు 50 వేల నుండి లక్ష క్యూబిక్ మీటర్ల రాతి వ్యర్థాలను తొలగించాల్సి ఉందన్నారు. ఇందుకు బ్లాస్టింగ్, డ్రిల్ చేసుకుంటూ నిదానంగా నిర్వహించాల్సి ఉందని, ఎంతో సమర్థవంతంగా పనిచేస్తే ఆరు మాసాలు కాకుంటే సంవత్సర కాలం ఈ పనికి పడుతుందన్నారు. అటు వంటి పనిని గత ఐదు సంవత్సరాల్లో ఏమాత్రం నిర్వహించకుండా ఇప్పుడు మాపై నిందనలు వేయడం ఏమాత్రం సబబని ఆయన ప్రశ్నించారు. వీటితో పాటు 22 కి.మి. ఫీడర్ కెనాల్ లైనింగ్, విస్తరణ పనులు కూడా పూర్తి స్థాయిలో జరుగలేదన్నారు. మొదటి టన్నల్ ద్వారా 3 వేల క్యూసిక్కులు, రెండవ టన్నల్స్ ద్వారా 8,500 క్యూసిక్కులు వెరసి మొత్తం 11,500 క్యూసెక్కు నీరు ప్రవహించే సామర్థ్యం ఆ ఫీడర్ కెనాల్ కు లేదన్నారు. అదే విధంగా ఫీడర్ కెనాల్ ద్వారా 53 టి.ఎం.సి.ల సామర్థ్యం గల నలమల సాగర్ రిజర్వాయరుకు నీరు చేరుకుంటుదని, అయితే ప్రస్తుతం ఆ రిజర్వాయరులో అర టి.ఎం.సి. నీటిని నిల్వచేసే అవకాశం కూడా లేదన్నారు. ఈ నలమల సాగర్ రిజర్వాయరు వల్ల 11 గ్రామాలు ముంపుకు గురవుతున్నాయని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద నిర్వాశితులకు దాదాపు రూ.1,100 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కనీసం కోటి రూపాయలు కూడా చెల్లించలేదన్నారు. 2021 జూలై 15 వ కేంద్ర జలవనరుల శాఖ హంద్రీనివా, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులను అప్రూవుడ్ ప్రాజెక్టులుగా పేర్కొంటూ, వెలిగొండను అన్ అప్రూవుడ్ ప్రాజెక్టుగా గజిట్ జారీచేస్తే గత ముఖ్యమంత్రి తన వ్యక్తిగత స్వార్థం కోసం నోరుమెదపలేదని ఆయన తప్పుపట్టారు. గత ప్రభుత్వం ప్రాజెక్టులకు గ్రీజు కూడా పెట్టలేకపోయిందని, గేట్లు కొట్టుకుపోయాయని, సోమశిల ప్రాజెక్టు గేట్లు, షట్టర్లు రోప్స్ తుప్పు పట్టిపోయేలా చేశారని, నీరు నిండితే సోమశిల ప్రాజెక్టు గేట్లు మూస్తే గేట్లు కొట్టుకుపోతాయేమోననే ఆందోళన మాకుందని, శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు కూడా సరిగా లేకపోవడానికి కారణం గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆయన తప్పుపట్టారు.

# వివేకా కేసులో ఉదయ్‌కు బెయిల్ మంజూరు

**అమరావతి ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాబాయ్, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో అరెస్ట్ అయిన గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. ఉదయ్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ క్రమంలో వివేకా హత్య కేసులో %ూ%6 నిందితుడిగా ఉన్న ఉదయ్ కుమార్ రెడ్డికి హైకోర్టు ధర్మాసనం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతీవారం పులివెందుల పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయాలిని ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. గత విచారణలో (ఆగస్టు 14) నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి.. సాక్షులను ప్రభావితం చేయడమే కాకుండా బెదిరింపులకు సైతం పాల్పడ్డాడని తెలంగాణ హైకోర్టుకు సీబీఐ స్పష్టం చేసింది. అదీకాక ఇదే హత్య కేసులో దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని సునీత తరుపు న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. ఇటువంటి పరిస్థితుల్లో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దని హైకోర్టను వైఎస్ సునీతతోపాటు సీబీఐ అభ్యర్థించింది. అలాగే ఉదయ్ కుమార్ పిటిషన్‌లో వైఎస్ సునీత రెడ్డి ఇంప్లీడ్ అయ్యారు. ఈ బెయిల్ పిటిషన్‌పై ఇరు వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇక ఈ కేసులో నిందితులు %ూ%-6 ఉదయ్ కుమార్ రెడ్డికి, %ూ%-7 భాస్కర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని కోర్టు దృష్టికి సీబీఐ తరుపు న్యాయవాది తీసుకు వెళ్లారు. ఇప్పటికే పిటిషనర్ మూడు సార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేస్తే.. న్యాయస్థానం మూడుసార్లు తిరస్కరించిందని సీబీఐ న్యాయవాది ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు విచారణలో ఉదయ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా.. వివేకా హత్య కేసులో వైఎస్ అవినాశ్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని గత ఏడాది ఏప్రిల్‌లో సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి ఈసీ గంగిరెడ్డి ఆస్పత్రికి ఎదురుగా జగన్ క్యాంపు కార్యాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఉదయ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు.. ఉదయ్‌ను కడప సెంట్రల్ జైలులోని అతిథిగృహానికి తీసుకెళ్లి.. ఆయన, తండ్రి న్యాయవాది సమక్షంలో అరెస్ట్ చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. హత్యకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయడంలో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఉందని సీబీఐ పేర్కొంది. అయితే... వివేకాను 2019 మార్చి 15న తెల్లవారుజామున 1.30 నుంచి 3 గంటల మధ్య నిందితులు హత్య చేశారు. దేవిరెడ్డి శివశంక ర్‌రెడ్డి ఆదేశాల మేరకు వివేకా మృతదేహానికి కట్లు కట్టడానికి వైద్యులను, సిబ్బందిని తీసుకురావడం, బ్యాండేజీలు తీసుకురావడం, ఫ్రీజర్‌బాక్సు, అంబులెన్స్ ఏర్పాటులో ఉదయ్‌కుమార్‌రెడ్డి కీలక పాత్ర పోషించాడని సీబీఐ చెబుతోంది. ఈయన తండ్రి జయప్రకాశ్‌రెడ్డి.. ఈసీ గంగిరెడ్డి ఆస్పత్రిలో కాంపౌండరు. వివేకా తలకు ఉన్న గొడ్డలిపోట్లకు జయప్రకాశ్‌రెడ్డిని పిలిపించే కుట్లు, బ్యాండేజీ వేయించారని సీబీఐ చార్జిషీట్‌లో పేర్కొంది. అంతేగాక.. వివేకా హత్య జరిగిన రోజు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి ఎంపీ అవినాశ్‌రెడ్డి, ఏ–5గా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలతో కలిసి వైఎస్ భాస్కర్‌రెడ్డి ఇంట్లో ఉన్నట్లు గూగుల్ టేకౌట్ ద్వారా ఆధారాలు సేకరించింది. వివేకా హత్య గురించి 2009 మార్చి 15న ఉదయం 6.26 గంటలకు బయటి ప్రపంచానికి తెలిసింది. అయితే ఉదయ్‌కుమార్‌రెడ్డి 6.25 గంటలకే అవినాశ్‌రెడ్డి ఇంట్లో ఉన్నాడని.. తర్వాత 6.29 గంటల నుంచి 6.31 గంటల వరకు వివేకా ఇంట్లో కూడా ఉన్నట్లు గూగుల్ టేకౌట్ ద్వారా సీబీఐ నిర్ధారణకు వచ్చింది.

# రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు

**పోలీసు శాఖను పటిష్ట పర్చేందుకు సిఎం సమీక్షలో పలు నిర్ణయాలు**

**రాష్ట్ర హోమ్ ,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత**

**అమరావతి ఆగస్టు 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్యక్షతన



హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో నేడు సమీక్షా సమావేశం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ శాఖ పటిష్టతతోపాటు రాష్ట్రంలో క్రైమ్ రేట్ తగ్గించే విధంగా పలు చర్యలు చేపట్టే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను, అనుమతులను జారీచేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయా ంలో పోలీస్ వ్యవస్థను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేసి ఆ వ్యవస్థకు అవసరమైన కనీస సదుపాయాలను, వసతులను కూడా కల్పించకపోవడం జరిగిందన్నారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ బిల్లులు చెల్లించకపోవడం, సిసి కెమేరాలు పనిచేయకపోవడం, మోడరనైజేషన్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ క్రింద కేంద్ర నిధులు సక్రమంగా సద్వినియోగం చేసుకోకపోవడం, క్షేత్ర స్థాయిలో పోలీసులకు వాహన సదుపాయాలు కల్పించకపోవడం, వాహనాల ప్యూయల్ను కూడా సక్రమంగా ఇవ్వక పోవడం, పోలీస్ స్టేషన్ల నిర్వహణ నిధులు సక్రమంగా విడుదల చేయకపోవడం వల్ల పోలీస్ వ్యవస్థం పూర్తి స్థాయిలో నిర్వీర్యం అయిపోయి రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తడం జరిగిందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు ప్రతి పోలీస్ స్టేషన్ వద్ద కనీసం ఆరు సి.సి. కెమేరాలు పెట్టాల్సి ఉందని, అయితే వాటి బిల్లులను కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఈ సమస్యలను అన్నింటినీ తక్షణమే అదికమించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు, వసతులు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు ప్రతి పోలీస్ స్టేషన్ వద్ద కనీసం ఆరు సి.సి. కెమేరాలు పెట్టేందుకు అవసరమైన రూ.11 కోట్లను వెంటనే క్లియర్ చేయమని సిఎం ఆదేశించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15 వేల సిసి కెమేరాల్లో ఏవి పనిచేస్తున్నాయో పది రోజుల్లో గుర్తించాలని, మరెక్కడ సిసి కెమేరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్న గుర్తించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ పెండింగ్ బిల్లుల బకాయిలు రూ.10 కోట్లు కూడా వెంటనే చెల్లించాలని సిఎం ఆదేశించారన్నారు. క్షేత్ర స్థాయిలో పోలీసుల పర్యటనకు అవసరమైన వాహనాలను ఇంకా ఎన్ని సమకూర్చాల్చి ఉందో వెంటనే గుర్తిస్తే వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా సమకూర్చుతామని సిఎం అన్నారని ఆమె తెలిపారు. ప్రతి వాహనానికి ప్రస్తుతం ఇస్తున్న నెలవారీ 150 లీటర్ల ఆయిల్ ను 300 లీటర్ల పెంచేందుకు సిఎం అంగీకరించారన్నారు. విశాఖపట్నంలో రూ.290 కోట్లతో గ్రే హౌండ్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, దానికి రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు ఆమె తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ప్రతి పోలీస్ స్టేషన్కు ఇన్వెస్టిగేషన్ చార్జీలుగా రూ.8 వేలు ఇచ్చేవారన్నారు. అయితే గత ప్రభుత్వం ఆ చార్జీలను కూడా నిలుపుదల చేసిందన్నారు. తిరిగి ఆ చార్జీలను ఇచ్చేందుకు సిఎం ఆమోదం తెలిపారని, అయితే ఇప్పుడు ఎంత ఇవ్వాలో నిర్ణయించాలని సూచించినట్లు ఆమె తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం అమరావతిలో దాదాపు రూ.49 కోట్లతో ప్రారంభించిన ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణాన్ని కూడా గత ప్రభుత్వం నిలుపుదల చేసిందన్నారు. అయితే ఆ ల్యాబ్ ను యూనివర్శిటీగా మార్పు చేస్తూ దాని నిర్మాణాన్ని కొనసాగించాలని సిఎం ఆదేశించినట్లు ఆమె తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించిన విధంగా త్వరలో తగు చర్యలు తీసుకోనున్న మంత్రి తెలిపారు.

# వీర జవానుల బలిదానాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

● ఏపీ జేఏసీ చైర్మన్ కె వి శివారెడ్డి



**విజయవాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** దేశం కోసం బలి దానాలు చేసిన వీర జవానుల త్యాగాలను యన్. సి.సి, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రతకు ఐక్యతకు కృషి చేయాలని జె .ఏ.సి, చైర్మన్ శివా రెడ్డి పిలుపునిచ్చారు. డెమొక్రటిక్,పీ. ఆర్. టి.యు, ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో విజయవాడ లో నిర్వహించబడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి కార్య క్రమం లో జిల్లా పరిషత్ హై స్కూల్ మూలపాడు యన్.సి.సీ, విద్యార్థులు ఉత్తమ యన్.సి.సి, యూనిట్ గా ఎంపికైన సందర్భంగా ఎన్సిసి విద్యార్థులకు మరియు ఎన్సీసీ టీచర్ బి.ఆదిలక్ష్మి కి ప్రత్యేక పురస్కారాల ప్రధానం జరిగింది .విజయవాడ డి. పీఆర్టియు, రాష్ట్ర కార్యాలయం జరిగిన ఈ అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏ.పీ, జె.ఎ.సి చైర్మన్ కే.వీ.శివారెడ్డి మాట్లాడుతూ నేటి యువతరం మహోన్నత దేశభక్తుడు నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఏపీ జె.ఎ.సి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక యువజనుల సభ్యత్వం కలిగిన యన్.సీ.సీ, దేశ రక్షణకు ఐక్యతకు కృషి చేస్తుందన్నారు. ఉత్తమ సేవలందించిన ఎన్సిసి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమ నిర్వాహకుడు డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ గత నెల 28 వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉపాధ్యాయ సేవాదళ్ ఆధ్వర్యంలో 100 మంది ఉపాధ్యాయులతో ఏర్పాటుచేయబడిన రక్తదాన శిబిరం లో ఇతర సేవా కార్యక్రమా లలో యన్.సీ.సీ, విద్యార్థులు చక్కటి సేవలు అంద చేశారని కావున వారిని మరియు యన్.సీ.సీ, టీచర్ బి ఆదిలక్ష్మి ని అభినందించి సర్టిఫికెట్ మెడల్ షీల్డ్ తో సత్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి యువత అధ్యక్షులుగా కోట రాంబాబు



**కోడూరు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** కోడూరు మండల చిరంజీవి యువత అధ్యక్షులుగా కోడూరు గ్రామానికి చెందిన కోట రాంబాబును నియమించినట్లు కృష్ణాజిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్, అవనిగడ్డ నియోజకవర్గ చిరంజీవి అధ్యక్షులు సిద్దినేని అశోక నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. కోడూరు టౌన్ అధ్యక్షులుగా అప్పికట్ల వినోద్ ను కోడూరు టౌన్ ఉపాధ్యక్షులుగా కోట సురేంద్ర, మండల ఉపాధ్యక్షులుగా పోసడపు భానుమూర్తిని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షుడు టౌన్ ప్రెసిడెంట్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ కు పలువురు అభినందనలు తెలిపారు.

# ఎంఈవో- 1ల బదిలీలు చేపట్టాలి

● విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కు ఎంఈవో-1అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం లేఖ



**విజయవాడ, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** మండల విద్యా శాఖాధికారులు -1 లకు జీరో సర్వీస్ తో బదిలీలు చేపట్టాలని కోరుతూ ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కు మంగళవారం లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు ఎంఈఓ -1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం ఒక ప్రకటన లో తెలిపారు. ఎంఈవో-1లకు దాదాపు ఏడేళ్లుగా బదిలీలు జరగలేదని, ఈ కారణంగా 2017 నుండి పని చేస్తున్న స్థానాల్లోనే చాలామంది ఎంఈవో లు పని చేస్తున్నారన్నారు. కావున బదిలీల కోసం ఎంఈవో 1 లు ఎదురు చూస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉద్యోగుల బదిలీలకు అనుమతించిన దృష్ట్యా ఐదేళ్ళు ఒకే చోట పూర్తి చేసుకున్న ఎంఈవో 1 లకు బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ విద్యా శాఖా మంత్రికి తమ సంఘ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.

# సీఎం, డిప్యూటీ సీఎం లకు కృతజ్ఞతలు

● రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి



**అమలాపురం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** గ్రామ పంచాయతీలు బలోపేతం చేయడానికి ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయ తీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీ సర్పంచుల అకౌంట్లోనే 998 కోట్లు, పట్టణ ప్రాంతాలకు 454 కోట్లు ,అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బకాయిలను వేసినందుకు రాష్ట్ర సర్పంచుల సమైక్య తరపున రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి సలాది బుచ్చిరాజు ధన్యవాదములు తెలిపి నారు. జగన్ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సర్వ నాశనం చేసిందని, రాజ్యాంగబద్ధంగా వచ్చిన సర్పంచు లవిధులు హక్కులను కాల రాశి,పంచాయతీ సర్పంచు లకు అంతరంగా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి సర్పంచులను ఉత్సవిగ్రహాలుగా జగన్ ప్రభుత్వం చేసిందని తెలిపినారు.కేంద్రం నుంచి వచ్చిన నిధులను నేరుగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అకౌంట్లోకి ఎన్డీఏ ప్రభుత్వం జమ చేసినదని, 23- 8-2024వ తేదీ ప్రతి గ్రామ పంచాయతీలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నిర్దేశించిన విధంగా సర్పంచ్ లందరూ గ్రామసభను భారీ స్థాయిలో నిర్వహించాలని బుచ్చిరాజు కోరారు.

# గ్రామాల్లో బయటపడుతున్న గత ప్రభుత్వ అక్రమాలు

● పేదల ఇళ్ళ నిర్మాణం పేరుతో లక్షల్లో నొక్కేసిన వైసీపీ నాయకుల బాగోతం తెలుసుకొని ఆగ్రహంతో ఊగిపోతున్న లబ్ధిదారులు



**నూజివీడు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం సుంకొల్లు, బత్తులవారిగూడెం,యనమదల గ్రామాల్లో పేదల ఇంటి నిర్మాణ సామాగ్రి మంజూరులో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టిన గృహనిర్మాణ శాఖ అధికారులు. ఇల్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇసుక,సిమెంట్,ఇనుము మెటీరియల్ చెల్లింపుల జాబితాతో ఇంటింటికి తిరిగి ఎంక్వరీ చేసిన అధికారుల బృందం. ఇప్పటివరకు తమ చేతికి ఎటువంటి హౌసింగ్ మెటీరియల్ ఋణం అందలేదనీ అధికారులకు తేల్చి చెప్పిన లబ్ధిదారులు. 95 మంది లబ్ధిదారుల పేర్లతో అక్రమంగా బిల్లులు మంజూరు జరిపినట్లుగా గుర్తించిన అధికారులు. పేద ప్రజలను మోసం చేసి, ప్రభుత్వ హౌసింగ్ శాఖకు దొంగలెక్కలను చూపి సుమారు కోటిరూపాయల మేర సొమ్మును కాజేసిన వైసీపీ నాయకులపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి ఫిర్యాదు చేసిన గ్రామ ప్రజలు.

**ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కె. సతీష్ కుమార్**

-జి.కొండూరు, ఆగష్టు 21 (వార్తాప్రభ) :



# ప్రశాంతంగా "ఎస్సీ వర్గీకరణ వద్దు- ఐక్యతే ముద్దు" అంటూ దళితులు చేసిన బంద్ విజయవంతం



**కృత్తివెన్ను,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** దేశంలో ఎస్సీల వర్గీకరణకు సుప్రీంకోర్టు ధర్మాసనం అనుకూలంగా తీర్పునివ్వడంతో ఈరోజు దేశమంతటా దళితులు ధర్మాసనం ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ భారత్ బంద్ కు పిలుపునిచ్చిన విషయం విదితమే. భారత్ బంద్ లో భాగంగా కృత్తివెన్ను మండలంలో గల జై భీమ్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో వివిధ అంబేద్కర్ యువజన సంఘాలు మరియు అన్ని గ్రామాల దళిత నాయకులు ఎస్సీ ఎస్టీ ఉపకులాల వర్గీకరణకు వ్యతిరేకంగా " ఎస్సీ వర్గీకరణ వద్దు- ఐక్యతే ముద్దు " అంటూ నినాదాలు చేస్తూ నూటికి నూరు శాతం భారత్ బంద్ ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించటం జరిగింది. మండల పరిసర ప్రాంతాలలో గల ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, వర్తక వ్యాపార సంస్థలు, ప్రైవేటు రంగ సంస్థలు బంద్ కు సహకరించినందులకు దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేసి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో పాటు క్రిమిలేయర్ విధానం తమదళితుల మనుగడకు, మరియు భవిష్యత్తు తరాలకు గొడ్డలి పెట్టు అని, సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు తమ హక్కులను నిర్వీర్యం చేసేలా ఉందని.. తీర్పుపై మరోసారి పునః పరిశీలన చేసి రాజ్యాంగం ద్వారా తమకు లభించిన హక్కులను కాపాడాల్సిందిగా దళిత సంఘాల నాయకులు నినదించారు. జై భీమ్ ఆర్మీ ఆర్గనైజేషన్ కృత్తివెన్ను వారి ఆధ్వర్యంలో మునిపెడ దళితవాడ గ్రామం మొదలుకొని ఎండపల్లి, అడ్డపర్ర, కృత్తివెన్ను, సీతనపల్లి, కోమాళ్ళపూడి, సంగ మూడి, గుడిదిబ్బ, గరిశ పూడి, మాట్లం, చిన్న చందాల మరియు పెద్ద చందాల,తదితర గ్రామాలలోని దళితులంతా బంద్ నిర్వహణలో ముందుకు రాగా, చిన్న గొల్లపాలెం, నిడమర్రు, పడతడిక, తాడి వెన్ను, లక్ష్మీపురం తదితర గ్రామాల నుంచి వచ్చిన దళిత నాయకులు, మరియు దళిత యువకులు వీరికి జత కలవడం జరిగినది. మండలంలో నూటికి నూరు శాతం బంద్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినదని, మరియు విజయవంతంగా బంద్ కొనసాగిందని, జై భీమ్ ఆర్మీ అధ్యక్షులు కాలా బత్తుల హేమాచలం, గౌరవ అధ్యక్షులు సాదే రాజు, ఉపాధ్యక్షులు ఈదా కిషోర్ వంటి తదితర ప్రముఖులు తెలియజేశారు. బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి, ఎటువంటి అపశృతులు జరగకుండా ప్రశాంత వాతావరణంలో బంద్ నిర్వహణకు తమ వంతు కృషి చేసిన దళితులందరికీ జై భీమ్ ఆర్మీ ఆర్గనైజేషన్ వారు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# హనుమాన్ జంక్షన్ లో మాలమహానాడు ఆధ్వర్యంలో విజయవంతం గా భారత్ బంద్..





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ఎస్సీ, ఎస్టీ ఉపకులాల వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా సంఘర్ష్ సమితి "రిజర్వేషన్ బచావో" పేరిట భారత్ బంద్కు పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్రంలో పలుచోట్ల నిరసన కొనసాగింది. హనుమాన్ జంక్షన్ లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ముందుగా పెరికీడు గ్రామంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం షాపులు, కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను, షాపులను, బ్యాంకు లు, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించారు. మాలమహానాడు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని బాపులపాడు మండలం లోని వేలేరు, వీరవల్లి, పెరికీడు, కానుమోలు ఇలా పలు గ్రామాల్లో పాఠశాలాలను మూయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీర్పును సుప్రీం కోర్టు ఉపసంహరించు కోవాలని మాల మహానాడు నేతలు డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయం విషయంలో ఆలోచించి బిల్లు ప్రవేశ పెట్టకుండా ఆగలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్, దాసరి బెనర్జీ, వరిగంజి కిషోర్, తోకల నాగరాజు, కొత్తూరు సాగర్, ప్రత్తిపాటి యేసుపాదం, ముత్యాల సువర్ణరాజు, బేతపూడి సురేష్, చిన్నం కోటి, శీలం రమణ, స్వీటీ, కూరపాటి రవి ప్రకాష్, యాకోబు, లూక, ఉమా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీ.బీ.ఎస్.ఈ. పాఠశాలలు గ్రామీణ విద్యార్థులకు వరం

● కేవలం ఐదు సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధిస్తే పదో తరగతి ఉత్తీర్ణులైనట్లు.
● దేశంలోనే అత్యధిక ప్రభుత్వ సీ.బీ.ఎస్.ఈ పాఠశాలలు ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఒకటి ● సీ.బీ.ఎస్.ఈ పాఠశాలను స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలి ● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** అత్యధిక సీ.బీ.ఎస్.ఈ పాఠశాలలు ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఒకటని దాదాపు 1,000కి పైగా ప్రభుత్వ పాఠశాలకు సీ.బీ.ఎస్.ఈ గుర్తింపు రావటం గ్రామీణ విద్యార్థులు మరియు దిగువ మధ్యతరగతి విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని వీటిని ఆంధ్రప్రదేశ్లో స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస్ రావు గారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కొత్తగా వచ్చిన విధానాల అమలులో కొన్ని ఇబ్బందులు ఉంటాయని వాటిని సవాళ్లుగా తీసుకొని వాటిని ఎదుర్కోవటం ఎలాగో చూస్తూ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధనకు అవసరమైన స్టాఫ్ ఫ్యాటర్ను సీ.బీ.ఎస్.ఈ పాఠశాలలలో అమలుచేసే ప్రకారం ఈ పాఠశాలల్లో కావలసిన టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ ను ఏర్పాటు చేస్తూ దేశంలోనే అత్యంత మెరుగైన విద్యా విధానాన్ని ఈ పాఠశాలలో అందించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సీబీఎస్ఈ పాఠశాలలను కొనసాగించడం ద్వారా విద్యార్థులకు ఏకరీతి బోధన అందుతుందని, దేశంలో ఎక్కడైనా చదువుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. సీబీఎస్ఈ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షల్లో అంతర్గత మూల్యాంకనం 20% ఉండటం వల్ల ఉత్తీర్ణత శాతం పెరగటానికి దోహదపడుతుందని అదేవిధంగా మన రాష్ట్రంలోని సిలబస్,సీ.బీ.ఎస్.ఈ సిలబస్కు పెద్ద తేడా ఏమీ లేదని కావున రాష్ట్ర స్థాయి 10వ తరగతి పరీక్షలకు సీబీఎస్సీ పరీక్షలకు పెద్ద భేదం ఏమీ ఉండదని అభిప్రాయపడ్డారు. సీబీఎస్ఈ పాఠశాలలో పదో తరగతిలో కేవలం ఐదు సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుందని మూడు భాషలలో కేవలం రెండు భాషల్లో ఉత్తీర్ణత సాధించిన ఆ విద్యార్థి పై తరగతులకు అర్హత పొందవచ్చు అని, తద్వారా ఇంటర్ లో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెంచవచ్చని ఆశ భావం వ్యక్తం చేశారు. విద్యార్థుల స్థాయిలను కేవలం సీబీఎస్ఈ పాఠశాలలో మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో అందరు విద్యార్థుల యొక్క స్థాయిలను పరీక్షించి, చదవటం రాయడంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పరిశోధన చేసి మెరుగైన ఫలితాలను రాబట్టడానికి తగిన విధాన రూపకల్పన చేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. మనదేశంలో విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉన్నందున మరియు మన రాష్ట్రం నూతన జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేస్తున్నందున సిబిఎస్ఈ పాఠశాలను కొనసాగించడం ద్వారా భారతదేశ బడ్జెట్ నుండి కూడా నేరుగా ఈ పాఠశాలలకు ఆర్థిక సహాయం, సాంకేతిక సహాయం తో పాటుగా మెరుగైన ప్రయోగశాలలు లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్లు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఇంజనీరింగ్ మరియు మెడిసిన్ లో దేశవ్యాప్తంగా ఒకే పరీక్షను అమల్లోకి తీసుకొస్తున్నందున ఈ సీబీఎస్ఈ పాఠశాలలు పటిష్టం చేయడం ద్వారా మన విద్యార్థులు జాతీయస్థాయిలో పోటీ పరీక్షలలో ఎక్కువ ప్రతిభను చూపే అవకాశం ఉందన్నారు. సీబీఎస్ఈ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన చేయటానికి కావలసిన మౌలిక సదుపాయాలు, బోధనా సిబ్బంది ఉపాధ్యాయులకు తగిన శిక్షణ, అర్హత కలిగిన ఆ పాఠశాలలో బోధించడానికి ఇష్టపడిన ఉపాధ్యాయులను పంపించడం ద్వారా నాణ్యమైన బోధన జరుగుతుందని ఆ వాతావరణం కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# జనసేన పార్టీ లో జాయిన్ అయిన మాజీ సిపిఎం పార్టీ నాయకులు మోచెర్ల ఎలీషా



**నూజివీడు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** సిపిఎం నూజివీడు మండలం మాజీ కార్యదర్శి గా నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం నేతగా పనిచేసిన రెగుంట గ్రామానికి చెందిన మోచెర్ల ఎలీషా గారు జనసేన పార్టీ సిద్ధాంతాలు ,పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి నూజివీడు జనసేన పార్టీ కార్యాలయం (ద్వారక థియేటర్ ఎదురు)లో జనసేన పార్టీ నాయకులు సమక్షంలో పార్టీలో చేరారు. జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ, యర్రంశెట్టి రాము ముమ్మలనేని సునీల్ కుమార్ మెడలో జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలీషా గారు 15 సంవత్సరాలపాటు సిపిఎం లో పనిచేసి పార్టీలోకి రావడం చాలా శుభపరిణామం అని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలు లో పాల్గొని , ప్రజాసమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఎలీషా గారికి పార్టీ తగిన రీతిలో గుర్తింపు ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రాము నూజివీడు నియోజకవర్గ నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్ నూజివీడు టౌన్ నాయకులు షేక్ బాజి mn పాలెం నాయకులు sk మస్తాన్ నూజివీడు జనసేన పార్టీ వీరమహిళ పావని కోటి నాయక్ శివ మరియు జన సైనికులు పాల్గొన్నారు

# ఈడుపుగల్లులో వేరు,వేరు ఘటనలలో ఆరుగురు పై కేసు నమోదు





**కంకిపాడు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలో వేరు, వేరు ఘటనల్లో ఆరుగురు వ్యక్తులు పై కేసు నమోదు అయింది. ఎస్.ఐ సందీప్ తెలిపిన వివరాలు ప్రకారం గ్రామంలోని హరిజనవాడలో అక్రమ మద్యం సీసాలను అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించి ఇందుపల్లి రవి వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి నుంచి 7 మద్యం సీసాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అదే గ్రామంలో ఒక ఇంటిలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలియడంతో పేకాట శిబిరంపై దాడి చేసి 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 3200 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఠాగూర్ గ్రంథాలయానికి పుస్తకాలు బహుకరణ



**విజయవాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ఠాగూర్ గ్రంథాలయానికి అన్నే శ్రీనాథ్ గారి పాప కాలిఫోర్నియాలో ఎంఎస్ చేస్తున్న నీలాంజని మరియు బాబు దిగ్విజయ్ వాళ్లు చిన్నప్పుడు చదువుకున్న స్టోరీ బుక్స్ మరియు ఇంగ్లీష్ నవలలు విలువైనవి ఠాగూర్ గ్రంథాలయానికి బహుకరించారు. గ్రంథాలయా అధికారిణి రమాదేవి వారికి ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు

# హనుమాన్ జంక్షన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్యానులు పంపిణీ



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 40 వేల విలువైన ఫ్యానులు లైన్స్ క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నందిగం స్వామి అందజేశారు. విద్యాభివృద్ధికి అవసరమైనవి అందిస్తామని చదువుల్లో మరింత మెరుగ్గా ఉండా లని మేడికొండ బుచ్చి బాపయ్య విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కళ్ళే పల్లి నారాయణరావు, అక్కినేని రాఘవేంద్రరావు, మాకినేని శ్రీనివాసరావు, మూల్పూరి సురేంద్ర, హెచ్ఎం దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# సింహాచలం వరాహలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర



**విశాఖపట్నం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామిని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చందనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వాదం ఇచ్చారు. స్వామివారి చిత్ర పటం, ప్రసాదం అందించారు.

# గ్రామాల అభివృద్ధి తో రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి

● ఎంపీ కేశినేని శివనాథ్( చిన్ని



**విస్సన్నపేట,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** గ్రామాలు అభివృద్ధితోనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో జన రంజక పాలన పొందేందుకే తెలుగింటి ఆడపడుచులు అర్ధరాత్రి వరకు మారుమూల గ్రామాలలో సైతం పోలింగ్ బూతులలో క్యూ లైన్ ల లో వేచి ఉండి మరి వారి పవిత్రమైన ఓటుతో దీవించి భారీ మెజారిటీతో గెలిపించారని నభూతో నభవిష్యతి అన్న చందంగా సువర్ణ పాలనను అందించేందుకు అడుగులు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యం ఉత్పత్తులతో ఆరోగ్యం పదిలం

● ప్రకృతి వ్యవసాయ విధానాలతో పర్యావరణానికీ ఎంతో మేలు ● జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శంగా నిలుస్తున్న చెవుటూరు రైతులు ● జిల్లా కలెక్టర్ డా.జి.సృజన






**జి.కొండూరు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యంతో పాటు ఈ వ్యవసాయ విధానంతో పర్యావరణానికి మరింత మేలు జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అన్నారు. జి.కొండూరు మండలం, చెవుటూరు గ్రామంలో బుధవారం పర్యటించి జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. నేలకు బలం, పంటకు ఆరోగ్యాన్నిచ్చే జీవామృతం తయారీ విధానాన్ని పరిశీలించారు.అదే విధంగా వివిధ రకాల కషాయాల తయారీ,దానిని వినియోగించే విధానాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. కొన్నేళ్లుగా ఈ ప్రాంత రైతులు, కౌలు రైతులు తాము ప్రకృతి సేద్యం ద్వారా పండిస్తున్న పంటలు, దిగుబడి, మార్కెటింగ్ తదితర వివరాలను కలెక్టర్, అధికారులతో పంచుకున్నారు. జీరో బడ్జెట్ ప్రకృతి సాగుతో తాము ఎంతో లాభపడుతున్నామని కంభంపాటి రమాదేవి,షేక్. వలీబ,లక్ష్మీ తదితర మహిళా రైతులు కలెక్టర్ కు తెలియజేశారు.ప్రత్తి లో అంతర పంట లు, చేల గట్ల మీద వేసే కూరగాయలు, ఆకు కూరల పంటలతో అదనపు ఆదాయం లభిస్తోందని, తాము ఇంటి పెరట్లోనూ ఇవే పంటలు పండిస్తున్నా మని తెలిపారు.అసక్తికలిగిన వారికి కూడా ఈ సాగు విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వారు కలెక్టర్ కి వివరించా రు.అలాగే సీతాఫలం, ఉమ్మెత్త, వేప తదితర పది రకాల ఆకులతో తయారుచేసే కషాయం మంచి ఫలితాలు ఇస్తోందని వివరించారు. ప్రకృతి వ్యవసాయ విధానాల ద్వారా 5204 రకం వరి సాగు తో మంచి రాబడి వస్తోందని ఓ రైతు తెలిపారు. అనంతరం కలెక్టర్ సృజన మాట్లాడుతూ చెవుటూ రు రైతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తు న్నారని,ఈ గ్రామ పరిధిలోని రైతులు అనుసరిస్తున్న జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు లాభసాటిగా ఉన్నాయని తెలిపారు.ప్రకృతి వ్యవసా యాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ అవకాశాన్ని కల్పిస్తామ న్నారు. ప్రకృతి వ్యవసాయంలో మన రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు ఉందనీ, జిల్లాలో పెద్ద ఎత్తున ఈ విధానాలను అమలుచేసేలా రైతులను ప్రోత్సహించ నున్నట్లు తెలిపారు.ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా జీవామృతం, వివిధ కషాయాలను ఉపయోగించి చేసే సాగుతో వచ్చే ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తాయన్నారు. గత నాలుగైదేళ్లుగా చెవుటూరు రైతులు జీరో బడ్జెట్ ప్రకృతి సేద్యం చేస్తూ, దాంతో ప్రయోజనాలు పొందుతున్నారని, నలుగురికీ ఆదర్శంగా నిలుస్తున్నారని వెల్లడించారు.వాణిజ్య పరంగా ఈ విధానం గిట్టుబాటు కాదు అనే అపోహలను వీరు దూరం చేశారన్నారు. ప్రకృతి సేద్యం ఉత్పత్తులను పాఠశాల లు,అంగన్వాడీ కేంద్రాలు,వసతిగృహాల్లో వినియోగించేలా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.అదే విధంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న స్థలాల్లో ప్రకృతి సేద్యంతో కిచెన్ గార్డెన్లను అభివృద్ధి చేసేలా చొరవ తీసుకుంటున్నట్లు వివరించారు.విద్యార్థులకూ ఈ విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సేద్యానికి అవసరమయ్యే కషాయాలు వంటివి తయారుచేసుకోలే ని వారికి వీలుగా డీఆర్డీఏ, ఔత్సాహిక రైతుల ద్వారా దుకాణాల ద్వారా విక్రయానికి పైలట్ ప్రాజెక్టును చేపట్టను న్నట్లు కలెక్టర్ సృజన తెలియజేశారు.

**అంగన్వాడీ, పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ సృజన :** చెవుటూరు గ్రామంలోని అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ను తనిఖీ చేశారు.పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాల అమలుతీరును పరిశీలించారు. అంగన్వాడీ చిన్నారు లతో ముచ్చటించా రు.మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఆహార నాణ్యతను పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రంలో కిచెన్ గార్డె న్‌ను పరిశీలించి ట్రేలో విత్తనాలు చల్లారు.పాఠశాలను సందర్శించిన కలెక్టర్ సృజన విద్యార్థుల సమగ్రాభివృద్ధికి టీచింగ్ ప్లాన్ ప్రకారం బోధన జరిగేలా చూడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్ పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు అమలుచేయాలని ఆదేశించారు. బడిబయట పిల్లలు ఉండకుండా ప్రత్యేకంగా సర్వే నిర్వహిస్తున్నామని, 100 శాతం పాఠశాలల్లో నమోదు జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్న ట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి జి.మోహన్‌బాబు,ఏపిసి ఎన్ ఎఫ్ డిపిఎం ఎన్టీఆర్ జిల్లా విజయ్ కుమారి, ఎంపీడీవో పి.అనురాధ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు,ఐసిడిఎస్ సిడిపివో పుష్పలత,పిడిఎస్ డిటి మాధవి లత, మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్, పి ఆర్ ఏఈ, వెలుగు పథకం ఏరియా కో–ఆర్డినేటర్,ఈఓపిఆర్ అండ్ ఆర్ డి భారతి,ఏపిఎం గురవయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐ.అన్నమ్మ,విఆర్ఓ ఎం.సాయి కుమార్,గ్రామ పంచాయితీ కార్యదర్శి, వైస్ ఎంపిపి సు బ్బారావు, విఏఏ లు డ్వాక్రా మహిళలు తదితరు లు ఉన్నారు.

# రేపు రికార్డులతో సహా మసీదుకు వస్తా..

## ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం..

● గుల్జార్ చౌక్ మసీద్ గత కమిటీలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలను ఖండించిన మాజీ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం. ముస్లిం మసీదు కమిటీ వ్యవహారాల్లో బయటి వ్యక్తుల ప్రమేయాన్ని ప్రవేశపెట్టడం సిగ్గుచేటు.. ముస్లిం సమాజంలో గత ప్రభుత్వ అవమానాలు, అరాచకాలు దిగమింగి.. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళుతున్నాం..



**గుడివాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** పట్టణంలోని గుల్జార్ చౌక్ మసీద్ లో అవకతవకలు జరిగాయంటూ, ఉయ్యూరుకు చెందిన జంపాన శ్రీనివాస్ గౌడ్ చేసిన ఫిర్యాదు మేరకు. ఇటీవల వక్ఫ్ బోర్డ్ అధికారులు తనిఖీలు చేయడం.. ఆ తర్వాత ప్రస్తుత కమిటీ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను గత కమిటీ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం స్పందించారు. నైజాంపేటలోని తన స్వగృహంలో ఇబ్రహీం మీడియా సమావేశం నిర్వహించి.. తన హయాంలో జరిగిన లావాదేవీల బ్యాంక్ రికార్డులను మీడియా ముఖంగా ఆయన చూపించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ.. గుల్జార్ చౌక్ మసీదు వ్యవహారంలో ప్రస్తుత వైకాపా కమిటీ పూర్తి అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు.. నిరాధార ఆరోపణలను తాను ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. కనీసం జనరల్ బాడీ సమావేశం కూడా లేకుండా గత డిసెంబర్ నెలలో అప్పటి వైకాపా ప్రభుత్వం దొంగచాటుగా కమిటీని వేసిందని.. ఆ కమిటీ వేసిన విషయాన్ని కూడా తమకు మార్చి నెలలో తెలియచేసారని ఇబ్రహీం తెలియజేశారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు మసీదు తాళాలు ఇచ్చామని. రికార్డులపై అనుమానాలు ఉంటే ప్రశ్నిస్తే తాము అప్పుడే సమాధానం చెప్పే వారమన్నారు. వాళ్ల ప్రభుత్వం ఉన్నన్ని రోజులు కళ్ళు మూసుకున్న ప్రస్తుత కమిటీ పెద్దలు.. ఇప్పుడు తనపై ఆరోపణలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కేవలం రాజకీయ కక్షతో ఇప్పుడు ఉన్న అధ్యక్షుడు కరీం బేగ్ ఆయన కుమారులు, అసత్య ప్రచారాలు చేస్తూ, తనపై బురద చెల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇబ్రహీం ఆరోపించారు. కనీస అవగాహన కూడా లేకుండానే ఇప్పటి కమిటీ ఉండటం బాధాకరమని.. అనాదిగా గుల్జార్ చౌక్ మరియు నూర్ మసీద్ లకు ఒకటే కమిటీ ఉంటుందని.. ప్రభుత్వ మరియు వక్ఫ్ బోర్డ్ రిజిస్టర్లలో కూడా రెండు మసీదుల రికార్డులు కలిపి ఉంటాయనీ, గ్రాంట్లు కూడా కలిపే వస్తాయన్నారు. గతంలో నూర్ మసీదుకు మంజూరైన నిధులను, గుల్జార్ చౌక్ మసీద్ అభివృద్ధికి వినియోగించామన్నారు. ప్రస్తుత షాపుల నిర్మాణ విషయం కోర్టు పరిధిలో ఉండడంతో.. మసీదు ఖాతాలో ఉన్న 12లక్షల నిధులను రేకుల షెడ్డులో ఉన్న నూర్ మసీద్ కు అద్భుతమైన భవనాన్ని నిర్మించామని, వక్ఫ్ బోర్డ్ అధికారులకు సమాచారం ఇచ్చి నిధులు వినియోగించినట్లు ఆయన తెలియచేశారు. మసీదుకు చెందిన ఒక్కో దుకాణం నుండి కేవలం 25వేల చొప్పున రెండు విడతలుగా వసూలు చేసామనీ, ఏ ఒక్క దుకాణ ఫీజు దారుడ్ని అడిగిన ఈ విషయం చెబుతారన్నారు. ఆ నిధుల వివరాల పూర్తి రికార్డులన్నీ తన వద్ద ఉన్నాయని, మిడిమిడి జ్ఞానంతో మాట్లాడి అబాసుపాలు కావద్దని ఇబ్రహీం హితవు పలికారు. అయినా తనపై వచ్చిన ఆరోపణల నుండి నా నిజాయితీను నిరూపించుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నానని.. శుక్రవారం మసీదుకు వచ్చి రికార్డులను అందరి ముందు ఉంచుతానని.. తనపై ఆరోపణ చేసిన వారిలో ఎవరికైనా దమ్ముంటే రికార్డులను తనిఖీ చేసుకోవచ్చనీ ఇబ్రహీం సవాల్ చేశారు. ఈ మీడియా సమావేశంలో పలువురు మైనార్టీ పెద్దలు, గుల్జార్ చౌక్ మసీద్ దుకాణ లీజూదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రబలుతున్న జ్వరాలు.. ఆందోళనలో ప్రజలు..!



**గుడివాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** పట్టణం లోని బాబూజీ నగర్, గుడ్ మెన్ పేట, నైజంపేట మరియు పంచవాటి కాలనీ లలో దోమలు ఎక్కువగా ఉండటం వలన విష జ్వరాలు డెంగ్యూ జ్వరాలు వ్యాపించి ప్రజలను ఎక్కువగా రోగాలు పాలు అవుతున్నారు.. ప్రపంచ దోమల దినోత్సవం రోజున పలు రకాల జ్వరాలు, వ్యాధులు వ్యాప్తికి కారణమవుతున్న దోమల నివారణ విషయంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలనీ పిలుపునివ్వటం శోచనీయంగా మారింది. ముఖ్యంగా పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది. వార్డులల్లో ఇళ్ల మధ్య చెత్తాచెదారం పేరుకుపోయింది. మున్సిపాలిటీ వారు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టకపోవడంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. ముఖ్యంగా కాలువల్లో మురుగనిల్వ చేరిపోయింది. ప్రధానంగా బాబూజీ నగర్, గుడ్ మెన్ పేట, నైజంపేట మరియు పంచవాటి కాలనీ తదితర ప్రాంతాలు దారుణంగా మారిపోయాయి. మురుగునీరు నిల్వ చేరినా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారైంది. కనుక గుడివాడ పురపాలక సంఘం వారు దోమలు కుట్టకుండా దోమలు లేకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు హాస్పిటల్లో డెంగ్యూ జ్వరాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.. ఈ నేపథ్యంలో దయచేసి తమను కాపాడవలసినదిగా ప్రజలు ప్రార్థిస్తున్నారు.

# అయ్యప్ప స్వామి మండల పూజ దీక్షలు

**కంకిపాడు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** మండలంలోని నెప్పల్లి గ్రామానికి చెందిన స్వర్ణ కంకణ గ్రహీత కోసూరి గురుస్వామి ఆధ్వర్యంలో పలువురు అయ్యప్ప భక్తులు మాలధారణ చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ శబరిమల లో అయ్యప్ప స్వామికి చేసి పడిపూజ, మండల పూజలకు వెళ్లే అయ్యప్ప భక్తులు ఈనెల నుంచి మాల ధారణ ధరించి 41 రోజులు నిష్టగా దీక్ష చేసి శబరిమల యాత్రకు బయలుదేరుతారు అన్నారు. అయ్యప్పస్వామి దీక్ష తీసుకోవలసిన వారు వారికి కావలసిన సమాచారం కోసం చలివేంద్రపాలెం అభయాంజనేయ స్వామి వద్ద తెలియజేస్తామని పేర్కొన్నారు.



# గుడివాడలో బంద్ సక్సస్.. ప్రశాంతం

● ఉదయం నుండి నిలిచిపోయిన బస్సులు - బంద్‌కు సహరించిన వ్యాపారవర్గాలు







**గుడివాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** భారత్ బంద్‌లో భాగంగా.. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు, బి.ఎస్.పి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం అయ్యింది. బుధవారం ఉదయం స్థానిక బస్టాండ్ వద్ద బస్సులను నిలుపుదల చేశారు. పట్టణంలో జరిగిన బంద్‌కు ప్రభుత్వ, వ్యాపార, పాఠశాలలు, సినిమా హాల్స్ సహకరించారు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ఈ సందర్భంగా ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, బి.ఎస్.పి జిల్లా ఇన్‌చార్జి దారం కరుణాకార్, దళిత సంఘల జెఏసీ నాయకులు దారం ఉపేంద్ర, జి.శ్రీకాంత్, కర్రా గాబ్రియేల్, కోటే చిన్నా, బెజ్జం సువర్ణరాజు, అబ్బూరి దాసు, యర్రమాల వీరస్వామి, అల్లూరి కరుణా, మెండా కిరణ్, గుంజా క్రీస్తురాజు లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఆర్టికల్ 341కు వ్యతిరేకమన్నారు. దేశంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఉత్తర భారత దేశంలోని మాదిగలంతా ఎస్సీ వర్గీకరనను వ్యతిరేకిస్తున్నార న్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పంజాబ్ హైకోర్టు ఐదుగురు జడ్జిలు, సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ఆర్టికల్స్ ప్రకారమైతే వర్గీకరణ చెల్లదని చెప్పాయో అవే ఆర్టికల్స్ ప్రకారం ఇప్పుడు వర్గీకరణ చేయొచ్చని చెప్పడం విడ్డూరం అన్నారు. రాజ్యాంగ సవరణ జరగకుండా ఆర్టికల్స్ మార్చకుండా వర్గీకరణ చేయాలని చెప్పడం కరెక్ట్ కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు క్రిమిలేయర్ ను అమలు చేయాలని చెబితే దాన్ని అమలు చేయమని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు లో పిటిషన్ దాఖలు చేయకపోవడం బిజెపి ద్వంద వైఖరికి నిదర్శనమన్నారు. వెంటనే ఎస్సీ వర్గీకరణను క్రిమిలేయర్ ను ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే నానాజీ

● నానాజీ కి ఘన సన్మానం



**కాకినాడ రూరల్/కరప,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** కూటమి పొత్తులో భాగంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేస్తే, జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలుపించారని, వారి రుణం తీర్చుకునేందుకు ప్రజల సంక్షేమంతో పాటు, నియోజవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు.మండల పరిధిలోని నడకుదురు ఒక ఫంక్షన్ హాలులో తెలుగు దేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సీనియర్ నాయకురాలు ఏటుకూరి నాగమణి ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్యే నానాజీ, టీడీపీ కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్,శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఏనమ్మకంతో గెలుపించారో ఆనమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజాసేవ ద్వారా నియోజకవర్గ ప్రజల, పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల మన్ననలు పొందుతానన్నారు. తన విజయానికి కృషి చేసిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నానాజీ, టీడీపీ నాయకుడు ప్రభాకర్, శాసనమండలి మాజీ చైర్మన్, ఎంఎ షరీఫ్, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంలను నిర్వాహకులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కాకినాడ రూరల్ పరిశీలకుడు కుడుపూడి సత్తిబాబు, మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ యాసలపు దుర్గాప్రసాద్, వివిధ పార్టీల నాయకులు బండారు మురళి, భోగిరెడ్డి కొండ బాబు, కరెడ్ల గోవిండ్లు,బోగిరెడ్డి గంగాధర్, మట్లా ప్రకాష్ గౌడ్,యాసలపు దుర్గాప్రసాద్, గుల్లిపల్లి శ్రీనివాసరావు, దుగ్గన బాబి, కొలాబత్తుల అప్పారావు, కౌలు నెహ్రూ,యడ్ల బాబి, కాకరపల్లి చల్లపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు.. సీబీఐ పిటిషన్

**విజయవాడ, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** బ్రిటన్ వెళ్లేందుకు అనుమతినివ్వాలంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీబీఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై నేడు వాదనలు జరిగాయి. సీబీఐ తన వాదనలు వినిపిస్తూ జగన్ విదేశీ పర్యటనకు అనుమతి నివ్వవద్దని కోర్టును కోరింది. జగన్ తరపు న్యాయవాదులు కూడా తమ వాదనలు వినిపించారు. అనంతరం కోర్టు తన నిర్ణయాన్ని ఈ నెల 27కు వాయిదా వేసింది. విదేశీ పర్యటనకు అనుమతినివ్వాలని కోరుతూ జగన్, వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి వేర్వేరుగా నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై నిన్న విచారణ జరిగింది. యూకేలో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లేందుకు జగన్ అనుమతి కోరగా.. యూకే, స్వీడన్, యూఎస్ వెళ్లేందుకు అనుమతినివ్వాలని విజయసాయి కోరారు.


NOTICE
IN THE HON'BLE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA
F.D.P.NO.8/2023
IN
O.S.NO.1034/2015
Between :
Prattipati Tirupathamma @ Lakshmi and other's ... Petitioner
AND
Abburi Appa Rao and Other's ... Respondents
To
2nd Respondent : Bandla Ragamalika, W/o. Yedu Sekhar, Hindu, Aged about 35 years, resident of Unguturu Village, Amaravathi Mandal, Guntur District-522016.
3rd Respondent:Bandla Yadu sekhar, S/o. Venkata Rao,Hindu, Aged about 41 years, resident of Unguturu Village,Amaravathi Mandal, Guntur District-522016.
The above named Petitioner filed a Final Decree petition in the Suit against the Respondents for the Hon'ble court pleased to appoint an advocate commissioner to divide the Petition Shedule property as per the preliminary decree and for other reliefs and the said petition was posted to 27-08-2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.
(By Order of the Court)
CH.AJAY KUMAR,
Advocate
Jadagamvari Street
Suryaraopet,Vijayawada-2
Ph: 2432345; 9848128444


# ఎల్ సి ఆఫ్ గుడివాడ ప్రగతి వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు..



**గుడివాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** బుధవారం ఉదయం 9–30 గంటల నుండి మధ్యాహ్నం 2–00 గంటల వరకు ఎల్.సి. ఆఫ్ గుడివాడ ప్రగతి వారీ ఆధ్వర్యంలో ఆర్ సీ. ఉపద్రష్ట రాంబాబు సహకారంతో బిల్లపాడు మరియు సమీప గ్రామాలలోని 200 మందికి రాయల్ ఐ హాస్పిటల్ కంటి వైద్యులచే ఉచిత కంటి వైద్య పరీక్షలు చేసి 30 మందికి శుక్లాలు ఆపరేషన్లు నిర్ధారించి, 50మందికి కళ్ల జోళ్ళు మిగిలిన వారికి ఉచితముగా మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు అధ్యక్షులు నల్లూరి శేషగిరి రావు, కార్యదర్శి అన్నే నవీన్, 2వ వైస్ ప్రెసిడెంట్ వర ప్రసాద్, ఆర్ సి ఉపద్రష్ట రాంబాబు, మల్లంపల్లి వెంకట్రావు, మనోజ్ కుమార్ జైన్, ప్రవీణ్ కుమార్ జైన్ తదితరులు హాజరయ్యారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188